# మనం

## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

గురువారం - 7 - మే - 2026 : పేజీలు 8


## శ్రీ గీతం కాలేజీలో అడ్మిషన్లు తీసుకునే ముందు ఒకసారి ఆలోచించండి

▪ ఉమ్మడి అనంతపురం జిల్లా విద్యార్థులు, తల్లిదండ్రులకు విజ్ఞప్తి ▪ దళిత,గిరిజన సంఘాలు విజ్ఞప్తి



**అనంతపురం మే 6 మనంన్యూస్ :** అనంతపురం ఉమ్మడి జిల్లా పరిధిలోని విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులకు దళిత, గిరిజన ప్రజాసంఘాల తరపున మనసు పూర్తిగా ఒక ముఖ్యమైన విజ్ఞప్తి చేస్తున్నాము. కళ్యాణ్ దుర్గం రోడ్డుకు సమీపంలో ఉన్న శ్రీ గీతం కాలేజీలో అడ్మిషన్లు తీసుకునే విషయంలో దయచేసి

మిగతా 2లో

# పర్యాటక పటంలో పెనుకొండ



- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- రూ.4 కోట్లతో పట్టణంలో రెండు ఎకో పార్కుల నిర్మాణం
- త్వరలో గొల్లపల్లి రిజర్వాయర్‌లో బోటింగ్ ప్రారంభం
- భారీ ఎన్టీఆర్ విగ్రహం కూడా రిజర్వాయర్‌లో ఏర్పాటు
- రూ.450 కోట్లతో కొండపై ఇస్కాన్ ఆధ్యాత్మిక కేంద్రం
- చురుగ్గా సాగుతున్న పనులు
- పర్యాటకంతో ఆదాయ ఆర్జన
- తిమ్మరుసు సమాధి సమీపంలో కొండ వద్ద ఫారెస్ట్ టోల్ గేట్‌ను ప్రారంభించిన మంత్రి సవిత

**పెనుకొండ మే 6 మనంన్యూస్ :** రాయలసీమను టూరిజం హబ్‌గా అభివృద్ధి చేయనున్న నేపథ్యంలో పెనుకొండ ప్రాంతాన్ని కూడా పర్యాటకంగా తీర్చిదిద్దనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. త్వరలో గొల్లపల్లి రిజర్వాయర్‌లో బోటింగ్ ప్రారంభించ నున్నామన్నారు. రాయలసీమలో సాగు, తాగునీటి కల్పనకు కృషి చేసిన అన్న ఎన్టీఆర్ విగ్రహాన్ని గొల్లపల్లి రిజర్వాయర్ లో ఏర్పాటు చేయనున్నామన్నారు. రూ.450 కోట్లపై నిధులతో పెనుకొండ కొండపై ఇస్కాన్ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక కేంద్రం ఏర్పాటుకు చర్యలుతీసుకుం టున్నా మన్నారు. పర్యాటక పటంలో పెనుకొండను నిలపడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. పెనుకొండ కొండకు

మిగతా 2లో





## విలేఖరి లక్ష్మీనారాయణపై దాడి చేసిన వారిని

# తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి



- ✦ శ్రీ గీతం కాలేజ్ అనుమతులు రద్దు చేయాలి
- ✦ బీఎస్పీ, ప్రజాసంఘాలు, కుల సంఘాలు, విద్యార్థి సంఘాల డిమాండ్

**అనంతపురం మే 6 మనంన్యూస్ :** మనం విలేఖరి కొత్తూరు లక్ష్మీనారాయణ, వారి కుటుంబ సభ్యులపై దారుణంగా దాడి చేసి చిత్రహింసలకు గురిచేసిన శ్రీ గీతం కాలేజీ కరస్పాండెంట్ మనీష నాయర్ మరియు ఆమె గుండాలపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు, అటెంప్ట్ మర్డర్ కేసులు నమోదు చేసి తక్షణం అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ బుధవారం అనంతపురం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం నుండి జిల్లా ఎస్పీ కార్యాలయం వరకు బీఎస్పీ పార్టీ, ప్రజా సంఘాలు, కుల సంఘాలు, విద్యా సంఘాలు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. విలేఖరి లక్ష్మీనారాయణపై జరిగిన దాడిని, ఆయన కుటుంబ సభ్యులను విచక్షణ రహితంగా కొట్టి హింసించిన వివరాలను ఎస్పీ కి వివరించి వారిపై వెంటనే చర్యలు తీసుకుని, తక్షణం అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రం అందజేశారు. గత నాలుగు రోజుల క్రితంశ్రీగీత కరస్పాండెంట్ మనీషా నాయర్ ఆధ్వర్యంలో దుండగులు విలేఖరి కొత్తూరు లక్ష్మీనారాయణ, విచక్షణ రహితంగా దాడి చేశారని,ఈ దాడిలో ఆయన సెల్‌ఫోన్‌ను ఎత్తుకెళ్లి ఫార్మాట్ చేసి తిరిగి ఇచ్చారని. నాలుగు రోజులు గడిచినా ఇప్పటి వరకు ఒక్క నిందితుడిని కూడా అరెస్టు చేయకపోవడం చాలా అనుమానాలకు తావిస్తోందని,

మిగతా 2లో



## కక్కలపల్లి మామిడి మార్కెట్‌ను తనిఖీ

▪ ఎమ్మెల్యే పరిటాల సునీత ▪ మామిడి విక్రయాల పరిశీలన

▪ మామిడికి మంచి ధరలు లభించడంతో రైతుల హర్షం

**అనంతపురం మే 06 మనం న్యూస్ ప్రతినిధి :** అనంతపురం రూరల్ మండల పరిధిలోని కక్కలపల్లి మార్కెట్‌ను రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆకస్మికంగా తనిఖీ చేశారు. బుధవారం ఉదయం రాప్తాడు మార్కెట్ యార్డ్ ఛైర్మన్ సుధాకర్, మండీల నిర్వాహకులు, అధికారులతో కలిసి ఆమె మార్కెట్‌ను పరిశీలించారు. కక్కలపల్లి మార్కెట్ లో ఇప్పటిదాకా టమోటా పంట మాత్రమే క్రయవిక్రయాలు జరిపేవారు. అయితే తాజాగా మామిడిపంట విక్రయాలు కూడా జరగడంపై ఎమ్మెల్యే సునీత హర్షం వ్యక్తం చేశారు. పంట తీసుకొచ్చిన రైతులు, వ్యాపారులతో మాట్లాడి ధరలు ఎంత ఉన్నాయి..ఎంత మేర లాభాలు వస్తున్నాయన్నది అడిగి తెలుసుకున్నారు. అలాగే మార్కెట్‌లో ఉన్న సౌకర్యాల గురించి కూడా

మిగతా 2లో



## అంతర్‌రాష్ట్ర హైవే దోపిడీ గ్యాంగ్ అరెస్ట్



- ➲ జాతీయ రహదారి -44పై నేరాలకు భారీ బ్రేక్
- ➲ 5.8 కోట్ల దోపిడీ కేసులు ఛేదన
- ➲ 10 మంది అరెస్ట్ 1.26 కోట్లు, బీఎం డబ్ల్యూసహా 3 కార్లు స్వాధీనం
- ➲ శ్రీ సత్యసాయి జిల్లాలో సంచలనం.. రాప్తాడు కనగానపల్లి హైవే దోపిడీలకు తెరదించిన పోలీసులు

**పుట్టపర్తి మే 06 మనంన్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లాలో వరుసగా చోటుచేసుకున్న హైవే దోపిడీలు ప్రజల్లో భయాందోళనలు కలిగించగా, జిల్లా పోలీసులు చురుకుగా స్పందించి రెండు సంచలనాత్మక కేసులను విజయవంతంగా ఛేదించారు.

ఎన్ హెచ్-44పై కిడ్నాప్, దోపిడీలకు పాల్పడిన ఒక వ్యవస్థీకృత అంతర్‌రాష్ట్ర నేర ముఠాను గుర్తించి, 10 మంది కీలక నిందితులను అరెస్టు చేశారు. ఈ కేసులలో మొత్తం సుమారు 5.8 కోట్ల నగదు దోచుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ దర్యాప్తులో భాగంగా 1 కోటి 26 లక్షల నగదు, లగ్జరీ కార్లు సహా పలు వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలువాహనాల అడ్డగింత కిడ్నాప్ కోట్ల దోపిడీ కేసు 1 (03-12-2025) కియా పోలీస్ స్టేషన్ పరిధిలో తెల్లవారుజామున జరిగిన ఘటనలో, గుర్తు తెలియని దుండగులు కదులుతున్న వాహనాన్ని అడ్డగించి,

మిగతా 2లో





## మోరుబాగులులో రాగులు కొనుగోలు కేంద్రం ప్రారంభం

➦ జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

**మడకశిర,మే 06, మనంన్యూస్:** గుడిబండ మండలంలోని పంచాయతీ కేంద్రమైన మోరుబాగులులో బుధవారం రైతు సేవా కేంద్రంనందు రైతుల నుండి రాగులు కొనుగోలు కేంద్రంను శ్రీ సత్య సాయి జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ చేతులు మీదుగా ఘనంగా ప్రారంభించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ తో పాటు మడకశిర ఇంచార్జీ ఆర్ డి ఓ ఆనంద్ కుమార్,వ్యవసాయ శాఖ ఏడిఏ కృష్ణ మీనన్, సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ రాజు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ గుడిబండ మండలంలో రాగులు పండించిన ప్రతి ఒక్క రైతులు కూడా రైతు సేవా కేంద్రంలోని కొనుగోలు కేంద్రంను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాగులు పండించిన రైతులందరూ కూడా తమ వివరాలనురైతు సేవ కేంద్రం అధికారికి ఇవ్వవలసిందిగా అయన తెలియజేసారు. రబీ 2025-26 సంవత్సరం

మిగతా 2లో



# మరణానంతర సేవలకూ గౌరవం

### ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో ఆధునిక మార్చురీ ఫ్రీజర్ ఏర్పాటు



**ధర్మవరం అర్బన్, మే 6, మనంన్యూస్ :** ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిని సమగ్ర వైద్య సేవల కేంద్రంగా అభివృద్ధి చేయాలనే దృఢసంకల్పంతో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖామంత్రి మరియు ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ గారు నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించడమే లక్ష్యంగా ప్రతి చిన్న సమస్యను గుర్తించి, దానికి తక్షణ పరిష్కారం చూపిస్తూ ప్రజానాయకుడిగా మంత్రి నిలుస్తున్నారని ఆయన కొనియాడారు. ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో మార్చురీ సదుపాయాల కొరతను గమనించిన మంత్రి సత్యకుమార్ యాదవ్, వెంటనే స్పందించి, ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీస్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా రూ.3,71,700/- లక్షల వ్యయంతో ఆధునిక సాంకేతికత కలిగిన రెండు మృతదేహాల సామర్థ్యం గల స్టెబిలైజర్‌తో కూడిన మార్చురీ ఫ్రీజర్‌ను ఏర్పాటు చేయించారు. ఇది ఆసుపత్రి సేవల్లో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. బుధవారం ఈ మార్చురీ ఫ్రీజర్ ఏర్పాటు కార్యక్రమాన్ని హరీష్ బాబు స్వయంగా ఆసుపత్రికి వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గతంలో మార్చురీలో సదుపాయాల కొరత కారణంగా మృతదేహాలను భద్రపరచడంలో ఇబ్బందులు ఎదురయ్యేవని, ముఖ్యంగా ఒకేసారి ఎక్కువ మృతదేహాలు వచ్చినప్పుడు పరిస్థితి మరింత క్లిష్టంగా మారేదని తెలిపారు. ఇప్పుడు మంత్రి చొరవతో ఏర్పాటైన ఈ ఆధునిక ఫ్రీజర్ వల్ల ఆ సమస్యలకు పూర్తిస్థాయిలో పరిష్కారం లభించిందని చెప్పారు. ముఖ్యంగా అత్యవసర పరిస్థితుల్లో లేదా ఒకేసారి ఎక్కువ మృతదేహాలు వచ్చిన సందర్భాల్లో కూడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా భద్రపరచుకునే సౌకర్యం కల్పించబడడం ద్వారా ప్రజలకు గౌరవప్రదమైన సేవలు అందేలా మంత్రి ప్రత్యేకంగా దృష్టి సారించారని ఆయన స్పష్టం చేశారు. ప్రజల అవసరాలను ముందుగానే అంచనా వేసి, వాటికి అనుగుణంగా సదుపాయాలు కల్పించడం మంత్రి సత్యకుమార్ యాదవ్ నాయకత్వ ప్రత్యేకత అని, ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిని రాష్ట్రంలో ఆదర్శ ఆసుపత్రిగా తీర్చిదిద్దేందుకు ఆయన తీసుకుంటున్న చర్యలు అభినందనీయం అని హరీష్ బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ధర్మవరం ఆసుపత్రిలో వైద్య సేవలు మరింత బలోపేతం కావడంతో పాటు, ప్రజలకు నమ్మకాన్ని కలిగించే విధంగా సదుపాయాలు మెరుగుపడుతున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ తిప్పేంద్ర నాయక్, బీజేపీ నాయకులు బిల్లే శ్రీనివాసులు, ఏలుకుంట్ల లక్ష్మీనారాయణ, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రాతిదూలం లాగుడు పోటీల విజేతలకు బహుమతులు అందజేసిన ధర్మతేజ



**కళ్యాణదుర్గం.కంబదూరు మే 6 మనంన్యూస్ :** మండలం ములకనూరు గ్రామంలో జరుతున్న తిమ్మరాయ స్వామి పల్లకి ఉత్సవం, జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన రాతిదూలం లాగుడు పోటీల విజేతలకు మొదటి బహుమతి 50 వేల రూపాయలను ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు అందించగా, రెండవ బహుమతి 40 వేల రూపాయలను యర్రబోతుల లక్ష్మీదేవి జ్ఞాపకార్థం యర్రబోతుల ప్రెసిడెంటు గారి తిప్పన్న చౌదరి కుటుంబ సభ్యులు ఇవ్వగా, మూడవ బహుమతి 30 వేల రూపాయలను కంబదూరు మాజీ ఎంపీపీ అమిలినేని లక్ష్మీనారాయణ ఇవ్వడం జరిగింది.. నేడు తిమ్మరాయ స్వామి ఆలయం వద్ద జరిగిన వృషభాలు రాతిదూలం లాగుడు పోటీలకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సూచనలతో టీడీపీ నాయకుడు దేవినేని ధర్మతేజ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు..రాతిదూలం లాగుడు పోటీలలో మొదటి బహుమతిని తోపుదుర్తి వృషభాలు కైవసం చెసుకోగా 50 వేల రూపాయాలను, రెండవ బహుమతిని సోములదొడ్డి వృషభాలు సొంతం చెసుకోగా వారికి 40 వేల రూపాయలను, మూడవ బహుమతిని అనంతపురంలిరాతిదూలం లాగుడుపోటీలవిజేతలకుబహుమతులు అందజేసిన ధర్మతేజ మండలం ములకనూరు గ్రామంలో జరుతున్న తిమ్మరాయ స్వామి పల్లకి ఉత్సవం, జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన రాతిదూలం లాగుడు పోటీల విజేతలకు మొదటి బహుమతి 50 వేల రూపాయలను ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు అందించగా, రెండవ బహుమతి 40 వేల రూపాయలను యర్రబోతుల లక్ష్మీదేవి జ్ఞాపకార్థం యర్రబోతుల ప్రెసిడెంటు తిప్పన్న చౌదరి కుటుంబ సభ్యులు ఇవ్వగా, మూడవ బహుమతి 30 వేల రూపాయలను కంబదూరు మాజీ ఎంపీపీ అమిలినేని లక్ష్మీనారాయణ ఇవ్వడం జరిగింది..నేడు తిమ్మరాయస్వామిఆలయం వద్ద జరిగిన వృషభాలు రాతిదూలంలాగుడు పోటీలకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సూచనలతో టీడీపీ నాయకుడు దేవినేని ధర్మతేజ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. రాతిదూలంలాగుడుపోటీలలోమొదటి బహుమతిని తోపుదుర్తి వృషభాలు కైవసం చెసుకోగా 50 వేల రూపాయాలను, రెండవ బహుమతిని సోములదొడ్డి వృషభాలు సొంతం చెసుకోగావారికి 40 వేల రూపాయలను,మూడవ బహుమతిని అనంతపురం పట్టణం ప్రియాంకనగర్‌వృషభాలు కైవసం చేసుకోగవారికి 30వేలరూపాయలనుస్థానిక నాయకులతో కలసి దేవినేని ధర్మతేజ అందజేశారు..



# ఐడిఎఫ్‌సి బ్యాంకు ఏటీఎం మిషన్ దొంగలించిన దొంగలు

- ధర్మవరంలో రెచ్చిపోయిన దొంగలు
- ఆరు టీములను ఏర్పాటు చేసిన డిఎస్పి నర్సింగప్ప
- సంఘటన స్థలాన్ని ఎస్పీ సతీష్ కుమార్ పరిశీలన




**ధర్మవరం అర్బన్ ఏప్రిల్ 6, మనంన్యూస్ :** పట్టణంలోని పుట్టపర్తి రోడ్ బాగానగల ఐడిఎఫ్సి ఫస్ట్ బ్యాంక్ లో బుధవారం తెల్లవారుజామున 3 గంటల నుండి 4 గంటల లోపు నలుగురు దుండగులు పక్కా ప్రణాళికతో ఏటీఎం మిషన్ గుణపముతో కొట్టి, తదుపరి ఏటీఎం మిషన్ ను ఏకంగా త్రాడుతో బోలోరా వాహనములో వెళ్లిపోయారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు వన్టౌన్ సీఐ నాగేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో, ఎస్సై ఉమాదేవి తో పాటు సిబ్బంది అక్కడకు చేరుకొని జరిగిన ఘటనను పరిశీలించారు. మొత్తంగా ఏటీఎం గాజు వాకిలిని కూడా పడగొట్టి సినీ పక్కిలో దొంగతనం చేశారు. అనంతరం సిఐ నాగేంద్రప్రసాద్ ఐడిఎఫ్సి ఫస్ట్ బ్యాంక్ మేనేజర్ కు సమాచారం ఇవ్వడంతో, మేనేజర్ అక్కడ చేరుకొని పరిస్థితిని గమనించారు. తదుపరి జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్‌తో పాటు డిఎస్పి నర్సింగప్ప ఏటీఎం వద్దకు చేరుకొని పరిశీలించారు. అనంతరం మేనేజర్ లోక్నాథ్ మాట్లాడుతూ ఏటీఎం మిషన్ లో 7 లక్షల నుండి 10 లక్షల లోపు నగదు ఉందని వారు స్పష్టం చేశారు. తదుపరి ఏటీఎంలో గల సీసీ కెమెరాలు ఆధారంగా వన్ టౌన్ పోలీసులు నలుగురు దొంగలను గుర్తించే ప్రయత్నంలో ఉన్నారు. పక్కా ప్రణాళికతో తెల్లవారుజామున ఈ దొంగతనం జరిగిందని పోలీసులు తెలిపారు. సీసీ కెమెరాలను పరిశీలించిన పోలీసులు సిఐ నాగేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో ఆరు టీములను ఏర్పాటు చేసి ఆ దొంగలను పట్టుకునేందుకు గాలింపు చర్యలను వేగవంతం చేశారు. ఏటీఎం దొంగలను త్వరలోనే పట్టుకొని అరెస్టు చేస్తామని సిఐ నాగేంద్ర ప్రసాద్ తెలిపారు. మొత్తం మీద రాష్ట్రంలోనే ఏటీఎంల దోపిడీ జరగడంతో, తిరిగి ధర్మవరంలో ఇటువంటివి చోటు చేసుకోవడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. ఈ కార్యక్రమంలో వన్టౌన్ ఎస్ఐ ఉమాదేవి, సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యార్థులు ఉత్తీర్ణతకు కృషి చేయాలి

### - డీఈవో ప్రసాద్ బాబు - ఆత్మకూరు హై స్కూల్‌ను ఆకస్మిక తనిఖీ



**ఆత్మకూరు మే 6 మనంన్యూస్ :** పదవ తరగతి పరీక్షలలో తేలైన విద్యార్థులకు సప్లమెంటరీ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించడానికి ప్రతి ఒక్క ఉపాధ్యాయుడుకృషిచేయాలని డిఇఓ ప్రసాద్ బాబు ఆదేశించారు బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ ను డీఈవో ప్రసాద్ బాబు ఆకస్మికంగా సందర్శించారు ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యా కార్యక్రమాల గురించి ఉపాధ్యాయులతో ఆరాధించారు పదవ తరగతి ఉత్తీర్ణత శాతం ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం నిర్వహించే ప్రత్యేక తరగతుల నిర్వహణ విధానం స్పెషల్ ఎన్రోల్మెంట్ కార్యక్రమం గురించి తెలుసుకొని తెలుసుకొని తగిన సూచనలు ఇచ్చారు పాఠశాల ఎన్రోల్మెంట్ కార్యక్రమం మరింత బలోపేతం చేయాలని చెప్పారు 10వ తరగతి ఫలితాల్లో 500 మార్కులు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు డీఈఓ వెంట ఏడి నవ్వి రసూల్ ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీదేవి ఎంఈఓ నరసింహారెడ్డి రామాంజనేయులు ఉపాధ్యాయులు రామాంజనేయులు అనురాధ సిఆర్పిలు తదితరులు ఉన్నారు



# జీతాలు చెల్లించాలని ధర్నా

### - గ్రామాలకు తాగునీరు నిలిపివేత



**ఆత్మకూరు మే 6 మనంన్యూస్ :** సత్యసాయి తాగునీరు పథకం కింద పనిచేస్తున్న కార్మికులకు ఐదు నెలలుగా జీతాలు చెల్లించలేదని బుధవారం ఆత్మకూరు సత్యసాయి సాగునీరు సరఫరా కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ జీతాలు చెల్లించక పోవడంతో కుటుంబ పోషణ బరువైందని ఆవేదన చెందారు సంబంధిత అధికారులకు అనేకమార్లు తెలిపిన స్పందించడం లేదని ఆరోపించారు దీంతో జీవనం రెస్టారహితంగా ఉందన్నారు జీతాలు చెల్లించే వరకు గ్రామాలకు తాగునీరు సరఫరా నిలిపివేస్తామని అన్నారు వెంటనే జీతాలు ఇవ్వాలని కోరారు సమ్మెలో హరిప్రసాద్ శ్రీరాములు రమేష్ రెడ్డి ఓబన్న వెంకటేష్ నాయక్ నరసింహులు అంతోన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# జిల్లా ద్వితీయ ర్యాంక్ సాధించిన యుక్తశ్రీ

### గురుకుల ప్రవేశ పరీక్షలో 95 మార్కులతో ప్రతిభ



**కళ్యాణదుర్గం టౌన్ మే 06 మనంన్యూస్ :** మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలల 5వ తరగతి ప్రవేశం కోసం నిర్వహించిన ప్రవేశ పరీక్షలో కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని ముదిగల్లు గ్రామానికి చెందిన విద్యార్థిని పూజారి యుక్తశ్రీ 95 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో ద్వితీయ ర్యాంక్‌ను కైవసం చేసుకుంది.యుక్తశ్రీ తల్లిదండ్రులు పూజారి ఆనంద్ బాబు, వనిజ కుమార్తె సాధించిన విజయంపై ఆనందం వ్యక్తం చేశారు. ప్రస్తుతం యుక్తశ్రీ 4వ తరగతి చదువుతూ, సత్యసాయి జిల్లా పేరూరు గ్రామంలోని రామకృష్ణ విద్యామందిర్‌పాఠశాలలో గురుకుల ప్రవేశానికి ప్రత్యేక శిక్షణ పొందింది.చిన్న వయస్సులోనే ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో ర్యాంక్ సాధించడం అభినందనీయమని కుటుంబ సభ్యులు తెలిపారు.విద్యలో మరింత రాణించిఉన్నత శిఖరాలనుఅధిరోహించాలని కుటుంబసభ్యులు,ఉపాధ్యాయులు ఆకాంక్షించారు.

## గ్రీన్ మ్యాట్ ఏర్పాటుపై నగరవాసుల హర్షం



**బళ్లారి, మే 06, మనం ప్రతినిధి :** బళ్ళారినగరంలో రోజురోజుకు సూర్యుడి ప్రతాపం పెరుగుతుండడంతో నగర కూడళ్లలో గ్రీన్ మ్యాట్ ఏర్పాటు చేయడంపై వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఉదయం 10:00 దాటితే చాలు భగభగ మండే ఎండలు, పెరుగుతున్న ట్రాఫిక్ సంచారం, ట్రాఫిక్ సిగ్నల్ కోసం భగభగ మండే ఎండల్లో వాహనదారులు పడుతున్న అవస్థను గమనించిన, బళ్లారి సిటీ మాజీ మేయర్, ఎం రాజేశ్వరి సుబ్బరాయుడు, కంటోన్మెంట్ రైల్వే గేట్ వద్ద గ్రీన్ మ్యాటర్ కోసం సిటీ కార్పొరేషన్ అధికారులను కోరగా స్పందించిన అధికారులు వెంటనే సర్కిల్లో గ్రీన్ మ్యాట్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నగరవాసులు గ్రీన్ మ్యాట్ ఏర్పాటుచేసిన మాజీ మేయర్ రాజేశ్వరి సుబ్బరాయుడు లను అభినం దించారు. ప్రజా సమస్యలను గమ నించి ప్రజలు అడగకముందే రాజేశ్వరి సుబ్బరాయుడు గ్రీన్ మ్యాట్ ఏర్పాటు చేయడంపై సర్వత్రా హర్షం వ్యక్తం అయింది. రాజేశ్వరి సుబ్బరాయుడు మాట్లాడుతూ తన డివిజన్ పరిధిలోని సమస్యలను పరిష్కరించడమే కాకుండా ప్రజా సమస్యలకు తాను ఎల్లప్పుడు స్పందిస్తానని తెలిపారు. స్పందించిన సిటీ కార్పొరేషన్ అధికారులకుఈసందర్భంగాఆమెధన్యవాదాలుతెలియజేశారు. ఈ సందర్భంగా యువనేత యోగానంద రెడ్డితో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరుపయోగంగా నీటి తొట్టెలు..



**గార్లదిన్నె మే 6 మనంన్యూస్ :** మండల పరిధిలోని మర్తాడు గ్రామంలో ప్రభుత్వం లక్షలు వెచ్చించి నిర్మించిన పశువుల నీటి తొట్లు నిరుపయోగంగా మారాయి. వేసవి వేడిలో పశువుల దాహార్తి తీర్చాల్సిన ఈ తొట్లు చెత్త కుప్పలతోనిండిపోయాయి. అధికారులనిర్లక్ష్యంకారణంగా ఈ దుస్థితి నెలకొందని, వెంటనే వీటిని ఉపయోగంలోకి తీసుక ఎరావాలని స్థానిక ప్రజలు, గ్రామస్తులు కోరుతున్నారు. అయితే ఈ తొట్టెలలో ఎప్పటికప్పుడు నీటిని నింపడం, మరమ్మతులు తదితరాల విషయాలను పర్యవేక్షించాలనే నిబంధన ఎందుకు మరిచిపోయారో అంటూ పాడి రైతులు, పశు పెంపకం దారులు ఎద్దేవా చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మర్తాడు గ్రామంలో ఉన్ననీటితొట్టెకీమరమ్మత్తులు చేయించి, ఎండల కాలంలో మూగజీవాలు దాహార్తి తీర్చేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



## లేపాక్షిలో వాహనాల తనిఖీలు

### హెల్మెట్ లేని రైడర్లపై జరిమానాలు

**లేపాక్షి, మే 07 మనంన్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు ఈరోజు లేపాక్షి మండలం చోళ సముద్రం టోల్‌గేట్ వద్ద పోలీసులు ప్రత్యేక వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలను హిందూపూర్ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జనార్ధన్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతున్న వాహనదారులను గుర్తించి, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై జరిమానాలు విధించారు. అలాగే, వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ, హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని పోలీసులు సూచించారు. ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని, లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.



## తక్కువ పెట్టుబడి.. అధిక లాభాలు చూపించడమే లక్ష్యం

### – అపరాజిత ప్రాపర్టీస్ అండ్ ఫామ్ ల్యాండ్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ శ్రీనివాసరావు



**అనంతపురం, మే 6 మనం న్యూస్ :** సామాన్య ప్రజల ఆశలు నెరవేర్చుకునేందుకు తమ సంస్థలో తక్కువ పెట్టుబడి పెడితే.. అధిక లాభాలు చూపిస్తామని అపరాజిత ప్రాపర్టీస్ అండ్ ఫామ్ ల్యాండ్ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం నగరంలోని 2వ రోడ్డులో గల వారి కార్యాల యంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలోనే మొట్టమొదటగా 'రూట్ కల్చర' ఎర్రచందనం ప్లాంటేషన్ చేస్తున్న ఏకైక సంస్థ తమదన్నారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్లాంటేషన్ ఉంటుందన్నారు. 25 సెంట్లలో 100 ఎర్ర చందనం మొక్కలు పెంపకం చేపట్టవచ్చని, ఇందుకు రూ.10.50 లక్షల ఖర్చవుతుందన్నారు. సమగ్ర భూసార పరీక్షలు చేసిన తర్వాతనే రెండేళ్ల వయసున్న మొక్కలను పెంచుతామన్నారు. అంతేకాకుండా మొక్కలకు సంరక్షణ కోసం జీపీఎస్, రిటైర్డు అర్మీ వ్యక్తి, సీసీ కెమెరాలు, డాగ్స్, విద్యుత్ ఫెన్సింగ్, డ్రిప్ పద్ధతి, సోలార్‌తోపాటు మీరు ఇంటి నుంచే ఈ మొక్కల సంరక్షణ చూసుకునేలాగూగుల్ మ్యాప్ఉంటుందన్నారు. ఈ ఎర్ర చందనం కట్ చేసే సమయం 12 ఏళ్లు పడుతుందని, ప్రభుత్వం అనుమతి తీసుకున్న తర్వాత కటింగ్ఉంటుందన్నారు. కష్టమర్ పెట్టిన పెట్టుబడి పదింతలవుతుందన్నారు. వచ్చేఆదా యంలో కష్టమర్లకు 60 శాతం, సంస్థకు 40 శాతం ఉంటుందన్నారు. అంతేకాకుండా 12 ఏళ్ల తర్వాత భూమి ధరలుకూడారెట్టింపు అవుతాయన్నారు. వారిపిల్లల సహకారానికిఇదిఎంతగానో ఉపయోగపడుతుం దన్నారు. కార్యక్రమంలో సంస్థడైరెక్టర్ నిశిత, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఖాదర్‌వలి, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కురుసాంగనహళ్ళిలో తీవ్ర మంచినీటి ఎద్దడి

- తాగునీరు లేక అల్లాడిపోతున్న గ్రామస్థులు
- కిలోమీటర్ల మేర నడిచి వెళ్తున్న మహిళలు వృద్ధులు
- పట్టించుకునే నాథుడే కరువయ్యారని మహిళలు ఆవేదన



**అగళి,మే 06,మనంన్యూస్:** అగళి మండలం,రామన పల్లి పంచాయతీ కురుససాశీగన హళ్లి గ్రామంలో తీవ్ర తాగునీటి ఎద్దడి నెలకొనడంతో తాగేందుకు గుక్కెడు మంచినీరు కోసం గ్రామస్తులు పడుతున్న బాధలు వర్ణానా తీతం. గ్రామంలో నెలకున్న తాగునీటి సమస్యను గ్రామస్తులు అధికారులకు,ప్రజా ప్రతినిధులకు అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోకుండా నిమ్మకు నీరేత్తినట్లు వ్యవహారిస్తూ ఏ మాత్రం పట్టించుకోవడం లేదని గ్రామ ప్రజల తీవ్ర ఆవేదన వ్యక్తం చేసారు. తాము తాగేందుకు గుక్కెడు మంచినీరుకోసం గ్రామంలోని రైతన్నల వ్యవసాయ బోర్లు వద్దకు కిలో మీటర్లు నుంచి బిందె నీళ్లు తెచ్చుకుంటు మన్నారు. ఇప్పటికైనా అధికారులువెంటనే స్పందించినీటి సమ స్యనుపరిష్కరించాలనిగ్రామస్తులుడిమాండ్ చేసారు. సమస్య పరిష్కరించి తాగునీరు అందించకుంటే మాత్రం తాము తమ గ్రామానికి దగ్గర ఉన్న నేషనల్ హైవేపై భారీ ధర్నాకు సిద్ధమ వుతామని వారుహెచ్చరించారు. అంతే కాకుండా నీటి సమస్య పరిష్కారం కాకుంటే ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయాన్నిముట్టడిస్తామనిగ్రామస్థులు, ముఖ్యంగామహిళలుహెచ్చరించారు. మొదట బుధవారం వారు ఖాళీ బిందెలతో తీవ్ర నిరసన చేపట్టారు.

## వాల్మీకి విగ్రహ ప్రతిష్టకు ఏర్పాట్లు సిద్ధం




**ధర్మవరం అర్బన్ ఏప్రిల్ 6, మనం న్యూస్:** ధర్మవరం పట్టణంలోని యర్రగుంట సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన వాల్మీకి విగ్రహ ప్రతిష్టకు వాల్మీక కుల బాంధవులు బొమ్మ రంగా ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. మూడు రోజులపాటు ఈ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించడానికి సన్నాహాలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీలు అంబికా లక్ష్మీనారాయణ, బీకే పార్థసారథి, ఎమ్మెల్యేలు పరిటాల సునీత, కాలవశ్రీనివాసులు, తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాలశ్రీరామ్‌లతో పాటు స్థానిక బిజెపి, జనసేన నాయకులు హాజరవుతున్నట్లు వాల్మీకి కమిటీ ప్రతినిధులు తెలిపారు. నేటి నుంచి 10వ తేదీ వరకు విగ్రహ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 8వ తేదీన కలిశ స్థాపన అంకురార్పణవేదపారాధనగణపతి వాస్తు పూజ నవగ్రహ పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా 9వ తేదీ వాల్మీకి విగ్రహానికి కళాకారుణ హోమాలు నాతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని ప్రతిజ్ఞ ఏర్పాటు చేయడం జరిగిందని కమిటీ ప్రతినిధులు తెలిపారు. 10 వ తేదీనవాల్మీకివిగ్రహానికిజ్యోతులబోనాలు కార్యక్రమం అంగరంగ వైభవంగా ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం వార్డు ఇంచార్జ్ భీమనేని ప్రసాద్ నాయుడు, వాల్మీకి కుల బాంధవులు టైలర్ గోపాల్ నాగరాజు చీమల రామంజి గోపాల్ అంకన్న వెంకటేశులు లక్ష్మీపతి చంద్రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాలను విక్రయించాలి

- రైతు కొనుగోలు చేసిన ప్రతి వాటికి రసీదు ఇవ్వాలి
- ఫర్టిలైజర్స్ డీలర్లను ఆదేశించిన ఉన్నతాధికారులు
- రైతుల నమ్మకాన్ని పెంచే దిశగా ఒక కీలక అడుగుగా తనిఖీలు



**ధర్మవరం అర్బన్ ఏప్రిల్ 6 మనం న్యూస్ :** రైతులకు నాణ్యమైన విత్తనాలను విక్రయించడంతో పాటు కొనుగోలు చేసిన వాటికి రసీదులు చెల్లించాలని... ఫర్టిలైజర్స్ యాజమాన్యాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనరేట్ కార్యాలయం, గుంటూరుకు చెందిన సహాయ వ్యవసాయ సంచాలకులు కళ్యాణ్ కుమార్ మరియు అనంతపురం వ్యవసాయ అధికారి శ్రీనాథ్ రెడ్డి లు ఆదేశించారు మండల వ్యవసాయ అధికారి ముస్తఫా సమక్షంలో ధర్మవరం పట్టణంలోని విత్తన దుకాణాలను బుధవారం పరిశీలించారు. విత్తన దుకాణాలపై వ్యవసాయ శాఖ అధికారుల సంయుక్త తనిఖీలు నిర్వహించడం రైతు సంక్షేమం పట్ల ప్రభుత్వ కట్టుబాటును మరోసారి స్పష్టం చేసింది. ఈ తనిఖీలలో ప్రధానంగా మండలంలో విక్రయిస్తున్న విత్తనాల నాణ్యత, వాటి మూలాలు, మరియు విక్రయ విధానాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు నష్టాలు కలగకుండా ఉండేందుకు సరైన ధృవీకరణ పత్రాలు (సోర్స్ సర్టిఫికెట్లు) కలిగిన విత్తనాలను మాత్రమే అమ్మాలని దుకాణదారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రత్యేకంగా హెచ్‌టీ పత్తి విత్తనాల విక్రయం పూర్తిగా నిషేధించబడిందని అధికారులు కఠినంగా హెచ్చరించారు. ఇటువంటి నిషేధిత విత్తనాలు రైతుల పంటలపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉన్నందున వాటి విక్రయాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని తెలిపారు. అదేవిధంగా, విత్తనాలు కొనుగోలు చేసే ప్రతి రైతుకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని సూచించారు. ఇది భవిష్యత్తులో ఎలాంటి వివాదాలు తలెత్తినా రైతులకు రక్షణ కల్పించడంలో కీలకంగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. నిబంధనలనుఅతిక్రమించిన దుకాణదారులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ఈ తనిఖీలు కేవలం నియంత్రణ చర్యలే కాకుండా రైతుల నమ్మకాన్ని పెంచే దిశగా ఒక కీలక అడుగుగా భావిస్తున్నారు. మొత్తం మీద, ఈ తనిఖీలు వ్యవసాయ రంగంలో పారదర్శకతను పెంచడంతో పాటు నాణ్యమైన విత్తనాలు రైతులకు అందేలా చేయడంలో ముఖ్యమైన పాత్ర పోషించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా ఫర్టిలైజర్స్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## వీరాపురం గ్రామం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు తిప్పేస్వామి తాత ముద్దన్న మృతి

– నివాళులు అర్పించిన సింగల్ విండో అధ్యక్షుడు గణేష్



**అమరాపురం,మే 06,మనంన్యూస్:** అమరాపురం మండలం,వీరాపురం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు వారి తాత ముద్దన్న బుధవారం మృతి చెందారు. ఈ సమాచారం తెలుసుకున్న అమరాపురం సింగల్ విండో అధ్యక్షుడు ఎన్.గణేష్ మృతుని నివాసం చేరుకుని మృత దేహంనకు అయన పూలమాల వేసి నివాళులు అర్పించారు.పెద్దాయన ఆత్మకు శాంతి చేకూరాలనిఅయన దేవుడిని ప్రార్థించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అమరాపురం టిడిపి కో క్లస్టర్ బిటి చన్నప్ప, ధనుంజయ, నాగరాజు,డీలర్‌రమేష్,మాజీడీలర్‌రఘు, శివకుమార్ దేవరాజు, పాల్గొన్నారు.

## లేపాక్షి వీరభద్రస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.4,48,531



**లేపాక్షి, మే 6( మనం న్యూస్):** లేపాక్షి శ్రీ వీరభద్ర స్వామి దేవాలయంలో శాశ్వత హుండీ లెక్కింపు బుధవారం నిర్వహించారు. గత నాలుగు నెలలకు గాను హుండీలో మొత్తం రూ.4,లక్షల 48,వేల 531 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎం.హెచ్. నరసింహమూర్తి తెలిపారు.ఈ హుండీ లెక్కింపు కార్యక్రమానికి పర్యవేక్షణాధికారిగా బి. నాగరత్నమ్మ వ్యవహరించారు. కార్యక్రమంలో గ్రామస్తులు వి. రవీంద్రనాథ్, కేంద్ర పురావస్తు శాఖ రాము, ఆలయ సిబ్బంది మరియు భక్తాదులు పాల్గొన్నారు.భక్తుల సహకారంతో ఆలయ అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని ఈ సందర్భంగా ఆలయ అధికారులు తెలిపారు.

## ధర్మవరం ఆర్టీసీ డిపోపై కడప జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తనిఖీ

**ధర్మవరం అర్బన్ ఏప్రిల్ 6 మనంన్యూస్ :** ధర్మవరం ఆర్టీసీ డిపోపై కడప జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాఘవ కుమార్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. డిపోలోని అన్ని విభాగాలను సమగ్రంగా పరిశీలించిన ఆయన, ప్రయాణికులకు అందిస్తున్న సౌకర్యాలపై కూడా ప్రత్యేక దృష్టి సారించారు. ప్రయాణికులతో ప్రత్యక్షంగా మాట్లాడి ఆర్టీసీ సేవలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.తనిఖీ అనంతరం గ్యారేజ్‌లో నిర్వహించిన సమావేశంలో డిపో అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు సూచనలు చేశారు. ముఖ్యంగా ఉద్యోగుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఎస్బిఐ హెల్త్ ఇన్సూరెన్స్ పథకాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఉద్యోగులు ఈ పథకంలో చేరి క్యాష్‌లెస్ వైద్య సేవలు పొందాలని అవగాహన కల్పించారు.బస్టాండ్ పరిసర ప్రాంతాల పరిశుభ్రత, నిర్వహణపై కూడా ఆయన సూచనలు ఇచ్చారు. అనంతరం కార్గో పార్సల్ సేవలను తనిఖీ చేసి, సిల్క్ ఉత్పత్తులు ఎక్కువగా బుక్ అవుతున్నాయని, అలాగే నర్సరీ మొక్కల రవాణా కూడా పెరుగుతోందని తెలుసుకున్నారు. ఈ సేవలను మరింత అభివృద్ధి చేసి ఆదాయాన్ని పెంచాలని డిపోసిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిపిటివో మధుసూదన్, డిప్యూటీ ఈఈ సురేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.




## జర్నలిస్టు లక్ష్మీనారాయణ పై దాడి హేయమైన చర్య...

శ్రీ గీతం జూనియర్ కాలేజ్ కరస్పాండెంట్ ను వెంటనే అరెస్టు చేయాలి దళిత సంఘాల డిమాండ్

**హిందూపురం మే 06 (మనం న్యూస్) :** గత మూడు రోజుల క్రితం అనంతపురం నగరంలోని గీతం కళాశాల యాజమాన్యం దళిత జర్నలిస్టు లక్ష్మీనారాయణపై దాడి హేయమైన చర్య! దాడికి పాల్పడిన గీతం కళాశాల గుర్తింపును రద్దుచేసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి,చట్టపరమైన చర్యలు తీసుకోవాలని హిందూపురంలోని ఎమ్మార్వో కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.దళిత నాయకులు రవికుమార్ మాట్లాడుతూ గత మూడు రోజుల క్రితం గీతం కళాశాల యాజమాన్యం అవినీతి ఆరోపణలను వార్తలు రాయడంతో కళాశాల యాజమాన్యం దళిత జర్నలిస్టు లక్ష్మీనారాయణ ఇంటికి వెళ్లి నానా బూతులు తిడుతూ కులం పేరుతో దూషిస్తూ కాళ్లు పట్టించుకుని విలేకరిపై దాడిచేయడం చాలా హేయమైన చర్య అదేవిధంగా ప్రజాస్వామ్యాన్ని కాపాడే విలేకరులపైనే దాడులకు పాల్పడితే ప్రజలకు ప్రజాస్వామ్యంపై నమ్మకం ఏ విధంగాఉంటుందిఅని మాట్లాడారు.కావున అధికారులు వెంటనే స్పందించి కళాశాల గుర్తింపును



రద్దు చేసి దాడికి పాల్పడిన దుండగులను వెంటనే అరెస్టుచేయాలనిడిమాండ్‌చేశారు.ఈ కార్యక్రమంలో జైభీమ్‌భారత్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు ఊటుకూరు నాగరాజు, దళిత నాయకులు ఎంఎస్ఆర్ మధు, నాగరాజు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అందించే రాయితీపై సాగు పరికరాల పంపిణీకి రైతులు దరఖాస్తులు చేసుకోండి

– మండల వ్యవసాయ శాఖ అధికారి వడ్డే తిమ్మప్ప



**మడకశిర,మే 06,మనంన్యూస్:** ప్రభుత్వం రాయితీ ధరలతో పంపిణీ చేయనున్న వేగవసాయ పనిముట్లు,పరికరాలకోసశీ మండలంలోని రైతులు దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా మడకశిర మండల వ్యవసాయ శాఖ అధికారి వడ్డే తిమ్మప్ప తెలిపారు.బుధవారం తన కార్యాలయంలో విలేకరులతో అయన మాట్లాడుతూప్రభుత్వం రాయతీ ద్వారా రైతులకు సాగు పరికరాల పంపిణీ లో భాగంగా మండలంనకు ఒక ట్రాక్టర్,ట్రాక్టర్ అనుబంధ పరికరాలు రెండు, స్ప్రేయర్లు ఇరవై, స్వీయచోదక పరికరాలు మూడు, పవర్ టిల్లర్స్ రెండు,గడ్డి కత్తిరించు యంత్రాలు వంటి వ్యవసాయ యంత్ర పరికరాలను మండల రైతులకు రాయితీపై అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఖరీఫ్, రబీ సాగు ఆధారంగా 2025-26 సంవత్సరానికి మడకశిర మండలంనకు పైన తెలిపిన యంత్ర పరికరాలు ఇవ్వడం కోసం రూ.10.12 లక్షలు కేటాయించిందన్నారు. ఈ పథకం అమలుకు సంబంధించి మార్గదర్శకాలు విడుదల చేసిందన్నారు.ప్రభుత్వ నిబంధనలను అయన స్పష్టంగా వివరించారు.ఎస్సీ, ఎస్టీ, చిన్న, సన్నకారు రైతులు, మహిళలకు యంత్రాల యూనిట్ ధరలో 50% చొప్పున, ఇతర రైతులకు 40% చొప్పున రాయితీ వర్తిస్తుందన్నారు. 40 హెచ్పీ వరకు సామర్థ్యం గల ట్రాక్టర్/ మినీ ట్రాక్టర్,ట్రాక్టర్ అనుబంధ పరికరాలు, స్ప్రేయర్లు, స్వీయచోదక పరికరాలు, పవర్ టిల్లర్స్ ,పంట కోత తర్వాత విలువ జోడింపు యంత్రాలు అందిచడం జరుగుతుందన్నారు.దరఖాస్తుచేసుకున్న లబ్ధిదారులను జిల్లా సంయుక్త కలెక్టర్ సమక్షంలో లాటరీ ద్వారా ఎంపిక చేస్తారన్నారు. జిల్లాల్లో మండలాలు,సామాజిక వర్గాల వారీగా ఎంపిక ప్రక్రియ, లబ్ధిదారుల జాబితా విడుదలవుతుందన్నారు.ఎంపికైన వారి మొబైల్ ఫోన్లకు మెసేజ్లు పంపిస్తారన్నారు. ప్రొసీడింగ్స్ ఇచ్చిన 15 రోజుల్లో రైతులు పరికరానికి సంబంధించి తమ వాటా మొత్తాన్ని డీలర్లకు చెల్లించాలన్నారు. ఆర్డర్ అందాక 15 రోజుల్లో రైతులకు యంత్రాన్ని అందిస్తారన్నారు. దరఖాస్తు దారులు రాయితీపై యంత్ర పరికరాలకు రైతు సేవా కేంద్రాలతో పాటు ఆన్లైన్లోనూ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. నచ్చిన డీలర్ వద్ద పరికరాన్ని కొనుక్కోవచ్చన్నారు. మే 5 నుంచి 19 వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. 23 నుంచి 25వరకు లాటరీ ప్రక్రియ ఉంటుందన్నారు. ఎంపికైన వారికి మంజూరు పత్రం ఇవ్వనున్నట్లు అయన తెలిపారు. లబ్ధిదారులు మే 26 నుంచి జూన్ 3 లోగా తన వాటా సొమ్ము డీలర్స్ లకు చెల్లించాలన్నారు. మే 26 నుంచి జూన్ 26 వరకు యంత్రాలు సరఫరా చేస్తారన్నారు. జూన్ 30 నుంచి డీలర్ ఖాతాలోకి రాయితీ సొమ్ము విడుదల ప్రక్రియ మొదలవుతుందన్నారు. ఆన్లైన్లో దరఖాస్తుకు వెబ్ సైట్:https://eseed.ap.gov.in/FM/ ఈ పథకానికి 2024-25 సంవత్సరంలో రాయితీ పొందినవారు అర్హులు కాదన్నారు. కుటుంబంలో ఒక సభ్యుడే దరఖాస్తు చేసుకోవాలన్నారు. భూమి రికార్డులు, అటవీ హక్కుల పత్రాలు, ఈ-పంట తదితర సమాచారం ఆధారంగా అర్హుల్ని ఎంపిక చేస్తారన్నారు.కావున యంత్ర పరికరాలు అవసరమైన రైతు సోదరులు ఈ అవకాశంను ఉపయోగించుకోవలసినదిగా మండల వ్యవసాయ అధికారి వడ్డే తిమ్మప్ప కోరారు.

## రాయితీపై సాగు పరికరాల పంపిణీకి రైతులు దరఖాస్తులు చేసుకోండి

– ఏఓ నాగరాజు

**అగళి,మే 06,మనంన్యూస్:** ప్రభుత్వం రాయితీ ధరలతో పంపిణీ చేయనున్న వేగవసాయ పనిముట్లు,పరికరాలకోసశీ మండలంలోని రైతులు దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా అగళి మండల వ్యవసాయ శాఖ అధికారి నాగరాజు తెలిపారు.బుధవారం తన కార్యాలయంలో విలేకరులతో అయన మాట్లాడుతూప్రభుత్వం రాయతీ ద్వారా రైతులకు సాగు పరికరాల పంపిణీ లో భాగంగా మండలంనకు ఒక ట్రాక్టర్,ట్రాక్టర్ అనుబంధ పరికరాలు రెండు, స్ప్రేయర్లు ఇరవై, స్వీయచోదక పరికరాలు మూడు, పవర్ టిల్లర్స్ రెండు,గడ్డి కత్తిరించు యంత్రాలు వంటి వ్యవసాయ యంత్ర పరికరాలను మండల రైతులకు రాయితీపై అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఖరీఫ్, రబీ సాగు ఆధారంగా 2025-26 సంవత్సరానికి అగళి మండలంనకు పైన తెలిపిన యంత్ర పరికరాలు ఇవ్వడం కోసం రూ.10.12 లక్షలు కేటాయించిందన్నారు. ఈ పథకం అమలుకు సంబంధించి మార్గదర్శకాలు విడుదల చేసిందన్నారు.ప్రభుత్వ నిబంధనలను అయన స్పష్టంగా వివరించారు.ఎస్సీ, ఎస్టీ, చిన్న, సన్నకారు రైతులు, మహిళలకు యంత్రాల యూనిట్ ధరలో 50% చొప్పున, ఇతర రైతులకు 40% చొప్పున రాయితీ వర్తిస్తుందన్నారు. 40 హెచ్పీ వరకు సామర్థ్యం గల ట్రాక్టర్/ మినీ ట్రాక్టర్,ట్రాక్టర్ అనుబంధ పరికరాలు, స్ప్రేయర్లు, స్వీయచోదక పరికరాలు, పవర్ టిల్లర్స్ ,పంట కోత తర్వాత విలువ జోడింపు యంత్రాలు అందిచడం జరుగుతుందన్నారు.దరఖాస్తుచేసుకున్న లబ్ధిదారులను జిల్లా సంయుక్త కలెక్టర్ సమక్షంలో లాటరీ ద్వారా ఎంపిక చేస్తారన్నారు. జిల్లాల్లో మండలాలు,సామాజిక వర్గాల వారీగా ఎంపిక ప్రక్రియ, లబ్ధిదారుల జాబితా విడుదలవుతుందన్నారు.ఎంపికైన వారి మొబైల్ ఫోన్లకు మెసేజ్లు పంపిస్తారన్నారు. ప్రొసీడింగ్స్ ఇచ్చిన 15 రోజుల్లో రైతులు పరికరానికి సంబంధించి తమ వాటా మొత్తాన్ని డీలర్లకు చెల్లించాలన్నారు. ఆర్డర్ అందాక 15 రోజుల్లో రైతులకు యంత్రాన్ని అందిస్తారన్నారు.దరఖాస్తు దారులు రాయితీపై యంత్ర పరికరాలకు రైతు సేవా కేంద్రాలతో పాటు ఆన్లైన్లోనూ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. నచ్చిన డీలర్ వద్ద పరికరాన్ని కొనుక్కోవచ్చన్నారు. మే 5 నుంచి 19 వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. 23 నుంచి 25 వరకు లాటరీ ప్రక్రియ ఉంటుందన్నారు. ఎంపికైన వారికి మంజూరు పత్రం ఇవ్వనున్నట్లు అయన తెలిపారు. లబ్ధిదారులు మే 26 నుంచి జూన్ 3 లోగా తన వాటా సొమ్ము డీలర్స్ లకు చెల్లించాలన్నారు. మే 26 నుంచి జూన్ 26 వరకు యంత్రాలు సరఫరా చేస్తారన్నారు. జూన్ 30 నుంచి డీలర్ ఖాతాలోకి రాయితీ



సొమ్ము విడుదల ప్రక్రియ మొదలవుతుందన్నారు. ఆన్లైన్లో దరఖాస్తుకు వెబ్ సైట్:https://eseed.ap.gov.in/FM/ ఈ పథకానికి 2024-25 సంవత్సరంలో రాయితీ పొందినవారు అర్హులు కాదన్నారు. కుటుంబంలో ఒక సభ్యుడే దరఖాస్తు చేసుకోవాలన్నారు. భూమి రికార్డులు, అటవీ హక్కుల పత్రాలు, ఈ-పంట తదితర సమాచారం ఆధారంగా అర్హుల్ని ఎంపిక చేస్తారన్నారు.కావున యంత్ర పరికరాలు అవసరమైన రైతు సోదరులు ఈ అవకాశంను ఉపయోగించుకోవలసినదిగా మండల వ్యవసాయ అధికారి నాగరాజు కోరారు.

## అనంతపురం ట్రాఫిక్ పోలీసులకు వేసవి సురక్షిత ఉపకరణాలు అందజేసిన జిల్లా ఎస్పీ జగదీష్



**అనంతపురం. మే 06 మనం న్యూస్ ప్రతినిధి :** అనంతపురం జిల్లాలోని 100మంది ట్రాఫిక్‌పోలీసులకు బుధవారం జిల్లా ఎస్పీజగదీష్ వేసవి సురక్షిత ఉపకరణాలు అందజేశారు.కూల్ కళ్లద్దాలు, లీటర్ వాటర్ బాటిల్, ఓఆర్ఎస్ ప్యాకెట్స్, క్యాప్, తదితర ఉపకరణలు కల్గిన కిట్లను ఎస్పీ అందజేశారు. మండుటెండలో ట్రాఫిక్ విధుల్లో ఉన్న సిబ్బంది సంక్షేమం కూడా ముఖ్యమన్నారు.వేసవిలోవడదెబ్బకు గురికాకుండా, వేడి బారినకుండా ఈ సురక్షిత ఉపకరణలు దోహదం చేస్తాయని ఆయన వెల్లడించారు.ఎండ వేడిమికి తట్టుకునేలాసిబ్బందికి వేసవిసురక్షితఉపకరణలుఅందజేయడానికి సహకరించిన కిమ్స్ సవీరా హాస్పిటల్ సురేంద్రరెడ్డి, సహేబా జగదీష్ , రూపాలి గిఫ్ట్ అండ్ నావల్టీస్ అనీల్ లకు జిల్లా ఎస్పీ జగదీష్ కృతజ్ఞతలు తెలియజేసి వారిని సన్మానించారు.ఈకార్యక్రమంలోఅనంతపురంఅర్బన్ డీఎస్పీ వి.శ్రీనివాసరావు, సి.ఐ వెంకటేష్ నాయక్, అనంతపురం కిమ్స్ సవీర హాస్పిటల్ నిర్వాహకులు సురేంద్రరెడ్డి, సహేబా జగదీష్ , రూపాలి అనీల్ , తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు సన్మానం




**నార్పల మే 6 మనంన్యూస్** : ప్రభుత్వ పాఠశాలలలో విద్యాభ్యాసం చేసి పదో తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రభుత్వ ఉపాధ్యాయ అసోసియేషన్ తరపున విద్యార్థులకు బుధవారం అభినందన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులకు కూడా శాలువా కప్పి, ప్రశంసా పత్రాన్ని అందించి సన్మానించారు. బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి సలీం550 అత్యధిక మార్కులు సాధించడం అభినందనీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికుమార్, ఉర్దూ ఉపాధ్యాయులు, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నగేష్, నాగప్ప, పిడి ఆంజనేయులు, పూర్వ ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి, చంద్రశేఖర్, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి రామాంజనేయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో మరణించిన ఉపాధ్యాయురా కుటుంబానికి అండగా లేపాక్షి విద్యాశాఖ

**లేపాక్షి, మే 06 (మనం న్యూస్):** స్థానిక లేపాక్షి మండలంలోని కేజీబీవీ పాఠశాలలో ఆంగ్ల విభాగం సిఆర్‌టిగా పనిచేస్తూ, ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందిన సుభాన్ భీ కుటుంబానికి మండల విద్యాశాఖ మరియు ఉపాధ్యాయులు అండగా నిలిచారు. ఆమె కుమార్తె భవిష్యత్తు కోసం మండల విద్యాశాఖ తరపున సేకరించిన రూ. 57,800 నగదును బుధవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.మండల విద్యాశాఖ అధికారులు ఎంఈఓ నాగరాజ్ నాయక్ మరియు ఉపాధ్యాయ జేఏసీ నాయకుల సమక్షంలో ఈ ఆర్థిక సహాయాన్ని సుభాన్ భీ కుమార్తెకు అప్పగించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఒక తోటి ఉపాధ్యాయురాలిని కోల్పోవడం అత్యంత బాధాకరమని, ఆమె కుటుంబానికి చిన్నపాటి ఊరటనిచ్చే ఉద్దేశంతో ఉపాధ్యాయులందరూ స్వచ్ఛందంగా ఈ విరాళాన్ని సేకరించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓలు, టీచర్స్ జేఏసీ ప్రతినిధులు మరియు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు



# రూ.2.35కోట్లతో సాగునీటి వనరుల పునరుద్ధరణ, మరమ్మతులు

- పనులు నాణ్యతగా, దీర్ఘకాలిక ప్రయోజనాలు ఉండేలా చేయాలి
- ఇరిగేషన్ అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం
- వ్యవసాయ యంత్రపరికరాల రాయితీలపై రైతులకు అవగాహన కల్పించండి
- వ్యవసాయశాఖ అధికారులకు ఎమ్మెల్యే సునీత సూచన



**అనంతపురం. మే 06 మనంన్యూస్ ప్రతినిధి :** జల వనరుల శాఖ ఆధ్వర్యంలో రాప్తాడు నియోజకవర్గంలో రూ.2.35కోట్లతో 2026-27వ సంవత్సరానికి సాగునీటి కాలువలు, డ్రైన్స్, సప్లై ఛానల్స్, మైనర్ ఇరిగేషన్ చెరువుల్లో వివిధ రకాల పనులు చేయాలని నిర్ణయించారు. క్షేత్రస్థాయిలో అన్ని పరిశీలించిన అనంతరం జంగిల్ తొలగింపు, పూడికతీత వంటి అవసరమైన అత్యవసర మరమ్మతులు, నీటి నిల్వ, పంపిణీ సక్రమంగా జరగడానికి అవసరమైన పనులను గుర్తించారు. ఇందు కోసం రూ.2.50కోట్లతో ప్రభుత్వానికి అంచనాలు పంపగా, 2.35కోట్ల నిధులకు ప్రభుత్వం ఆమోదించింది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే పరిటాల సునీత బుధవారం అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో మైనర్ ఇరిగేషన్ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం మంజూరైన పనులు ఎప్పుడు చేపట్టాలి, ఎలా చేయాలన్న అంశాల గురించి చర్చించారు. పనులు నాణ్యతతో అతి త్వరగా పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం చేపట్టిన పనులు దీర్ఘకాలిక ప్రయోజనాలు అందించే విధంగా ఉండాలన్నారు. ఎక్కడా నిధుల దుర్వినియోగం ఉండరాదన్నారు. సాగునీటి సంఘాలు, రైతులతో చర్చించి.. పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. వర్షాకాలం లోపు పనులన్నీ పూర్తి చేస్తే..ఆ ఫలితాలు మనకు ఈ సంవత్సరంలోనే చూడవచ్చన్నారు.యంత్రపరికరాల కోసం అర్హులైన రైతులు దరఖాస్తు చేసుకోండి...వ్యవసాయ యాంత్రీకరణపథకం కింద రైతులకు వ్యక్తిగతంగా వ్యవసాయ పరికరాలను ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తోందని.. అర్హులైన రైతులు దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. ఈ పథకానికి సంబంధించి వ్యవసాయశాఖ అధికారులతో ఆమె తన క్యాంప్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఎలాంటి పరికరాలు ప్రభుత్వం అందిస్తోంది.. దానికి సబ్సిడీ ఎంత, ఎస్సీ ఎస్టీలకు ఉన్న రాయితీల గురించి ప్రత్యేకంగా అవగాహనకల్పించాలన్నారు.ప్రతియంత్రం అర్హులైన రైతులకు అందేలా చూడాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మార్గదర్శకాలకు అనుగుణంగా వ్యవసాయ యాంత్రీకరణపై సబ్ మిషన్ కింద వ్యవసాయ యాంత్రీకరణ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత తెలిపారు. లబ్ధిదారుల ఎంపిక, పథకం అమలులో పూర్తి పారదర్శకత ఉంటుందన్నారు. అర్హులైన రైతులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. రైతులు సొంతంగా దరఖాస్తు చేసుకోవచ్చుని.. లేదా గ్రామాలలో ఉన్న రైతు సేవాకేంద్రాలలో సిబ్బంది సహాయంతోదరఖాస్తుచేసుకోవచ్చన్నారు. ఇందులో ఎస్సి, ఎస్టి, చిన్న, సన్నకారు, మహిళా లబ్దిదారుల కుయంత్రాల యూనిట్ ధరలో 50శాతం సబ్సిడీ ఇతర రైతులకు 40శాతం సబ్సిడీ ఉంటుందన్నారు. వ్యవసాయ యంత్రాలు, పరికరాలను 9 రకాలుగా విభజించి సబ్సిడీపైఅందిస్తోందన్నారు. రైతులకు అవసరమైన పవర్ టిల్లర్లు, రోటోవేటర్లు, హార్వెస్టింగ్ త్రెషర్లు, పురుగు మందులుపిచికారీ చేసేందుకు ఉపయో గించే స్ప్రేయర్లు ఇవ్వనున్నట్టు చెప్పారు. వీటితో పాటు నూర్పిడి యంత్రాలు, విత్తన గొర్రులు, ట్రాక్టర్‌తో పనిచేసే వ్యవసాయ అనుబంధపరికరాలు,40హెచ్.పి.వరకు సామర్థ్యం కలిగిన 2డబ్ల్యూడి, 4డబ్ల్యూడి ట్రాక్టర్ లను రైతులకు రాయితీ పై ఇస్తున్నట్టు వివరించారు. అయితే రైతులు నిర్ణీత గడవులోగానే దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.

# పిల్లల భవిత ఇక బృందావనం

- కొత్తపల్లి లో నూతన పాఠశాల ప్రారంభం
- విద్యార్థులకు మంచి భవిత ఇవ్వడమే మా లక్ష్యం : కరస్పండెంట్ అంజలి నగేష్



**సోమందేపల్లి మే 06 మనం న్యూస్** : ప్రతి విద్యార్థికి మంచి భవిష్యత్తు ఇవ్వడమే మా బృందావనం ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఉద్దేశం అన్నారు కరస్పాండెంట్ అంజలి నాగేష్, శ్రీ సత్యసాయి జిల్లా సోమందేపల్లి మండలం కొత్తపల్లి లో బుధవారం బృందావనం ఇంగ్లీష్ మీడియం పాఠశాలను కరస్పాండెంట్ అంజలి, హెచ్ఎం నాగేష్ ఆధ్వర్యంలో కూటమి నేతల సమక్షంలో బృందావనం ఇంగ్లీష్ మీడియం పాఠశాల ను ప్రారంభించారు. ఈ పాఠశాల ప్రారంభానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సగర ఉప్పర కార్పొరేషన్ చైర్మన్ వెంకటరమణ ముఖ్యఅతిథిగా విచ్చేయగా మండల కన్వీనర్ నడింపల్లి వెంకటేష్ సమక్షంలో బృందావనం ఇంగ్లీష్ మీడియం పాఠశాల రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్అంజలినాగేష్విలేకరులతో మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి మా పాఠశాలలో మంచి విద్యాబోధనలో నేర్పించి, వారిని ఉన్నత స్థానానికి తీసుకోవడమే మా లక్ష్యం అని మా పాఠశాలలో నర్సరీ నుండి ఆరవ తరగతి వరకు అడ్మిషన్లు మొదలయ్యాయని,ప్రతి పేద ఇంటి విద్యార్థిని ఓ ఆణిముత్యాలాలతీర్చిదిద్దడానికిమావద్దఅనుభ వజులైన ఉపాధ్యాయ ఉపాధ్యాయులు ఉన్నారని, ప్రతి పేద నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు మంచివిలువైనవిద్యనుఅందించడమేమా బృందావన ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఉద్దేశం అన్నారు.






## లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానంలో మహా శాంతి ప్రతిష్ట కార్యక్రమ వేడుకలు



**ధర్మవరం అర్బన్ ఏప్రిల్ 6, మనంన్యూస్ :** ధర్మవరం పట్టణానికి ఆధ్యాత్మిక వెలుగునందించే శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానంలో మహా శాంతి ప్రతిష్ట కార్యక్రమ వేడుకలు భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ ప్రాంగణం వేదమంత్రాల నినాదాలతో, మంగళ వాయిద్యాల స్వరాలతో పవిత్ర క్షేత్రంగా మారి భక్తుల హృదయాలను పరవశింపజేసింది.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కోనేరాచార్యులు, మకరంద బాబు, భాను ప్రకాష్, చక్రధర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. తొలిరోజున ఆలయ శుద్ధి, సంరక్షణకు సంబంధించిన ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఆలయ ఈవో వెంకటేశులు మరియు అడహక్ చైర్మన్ చెన్నంశెట్టి జగదీశ్వర ప్రసాద్ ప్రారంభించారు. ఈ మహోత్సవం విశిష్టత ఏమిటంటే,... 12 సంవత్సరాలకు ఒకసారి మాత్రమే జరిగే ఈ మహా శాంతి ప్రతిష్ట కార్యక్రమం ఆలయానికి కొత్త ఆధ్యాత్మిక శక్తిని ప్రసాదిస్తుందని విశ్వాసం. మే 7 నుంచి ప్రారంభమైన ఈ వేడుకలు జూన్ 22, 24 తేదీలలో నిర్వహించే కుంభాభిషేక మహోత్సవంతో మహోన్నతంగా ముగియనున్నాయి.భక్తుల విశ్వాసం, దైవానుభూతి కలిసిన ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తాదులు పాల్గొని స్వామివారి కృపను పొందారు. వారి పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించడం విశేషం. ఈ మహోత్సవాన్ని విజయవంతం చేయడంలో దాతల పాత్ర అమూల్యమని ఆలయ నిర్వాహకులు కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. అన్నమయ్య సంకీర్తనలు..అన్నమయ్య సేవా మండలి అధ్యక్షులు పోరాల పుల్లయ్య శిష్యబృందం ఆలపించిన భక్తిగీతాలు కార్యక్రమానికి మరింత ఆధ్యాత్మికమాధుర్యాన్ని చేకూర్చాయి. గానామృ తంలోతేలియాడినభక్తులుదైవసన్నిధిలో భక్తి పరవశాన్ని అనుభవించారు. మొత్తం మీద, ఈ మహా శాంతి ప్రతిష్ట వేడుకలు కేవలం ఆచార కార్యక్రమాలకే పరిమితంకాకుండా,భక్తి,సంప్రదాయం, సామూహికఆధ్యాత్మికతకలిసినమహోత్సవంగా నిలిచాయి. స్వామివారి అనుగ్రహంతో ప్రాంతానికి శాంతి, సుభిక్షం చేకూరాలని భక్తులు ఆకాంక్షించారు.

- స్వామివారి అనుగ్రహంతో ప్రాంతానికి శాంతి, సుభిక్షం చేకూరాలి
- 12 ఏళ్ల తర్వాత కుంభాభిషేక మహోత్సవం కార్యక్రమానికి శ్రీకారం
- అడహక్ చైర్మన్ చెన్నంశెట్టి జగదీశ్వర ప్రసాద్ ఆధ్వర్యంలో



# ప్రజల భూమి రెవెన్యూ సమస్యలను గ్రామస్థాయిలోనే పరిష్కరించడమే లక్ష్యం

- నేటి నుండే (మే7) ఒక నెల ఒక గ్రామం నాలుగు సందర్శనలు" (వన్ మంత్ వన్ విలేజ్ ఫోర్ విసిట్స్ ) కార్యక్రమం ప్రారంభం
- గ్రామ స్థాయిలోనే భూ సమస్యల పరిష్కారం
- ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా సంయుక్త కలెక్టర్ సి. విష్ణు చరణ్



**అనంతపురం, కలెక్టరేట్ మే 6 మనంన్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఒక నెల ఒక గ్రామం నాలుగు సందర్శనలు" (వన్ మంత్ వన్ విలేజ్ ఫోర్ విసిట్స్ ) కార్యక్రమం ద్వారా ప్రజల భూమి మరియు రెవెన్యూ సమస్యలను గ్రామ స్థాయిలోనే పరిష్కరించడమే లక్ష్యమని, నేటి మే నెల మొదటి గురువారం నుండి మన జిల్లాలో సదరు కార్యక్రమం ప్రారంభం అవుతుందని అనంతపురము జిల్లా సంయుక్త కలెక్టర్ సి. విష్ణు చరణ్ రెవెన్యూ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.గ్రామాలను రెవెన్యూ వివాద రహిత గ్రామాలుగా మార్చడం, భూ రికార్డుల ఖచ్చితత్వం మరియు పారదర్శకతను పెంచడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని ఆయన పేర్కొన్నారు. పదేపదే వచ్చే ఫిర్యాదులను తగ్గించి, ప్రజలకు వారి గ్రామంలోనే వేగవంతమైన రెవెన్యూ సేవలు అందించేందుకు ఈ ప్రత్యేక కార్యాచరణ రూపొందించబడిందనీ అన్నారు.కార్యక్రమ అమలు తీరు:ప్రతి మండలంలో నెలకు ఒక రీ సర్వే చేసిన గ్రామాన్ని, అధికంగా రెవెన్యూ సంబంధిత సమస్యలు ఉన్న గ్రామాలను తహసీల్దార్ ఎంపిక చేసి, ప్రతి నెల ప్రతి గురువారం సంబంధిత అధికారులు ఆ గ్రామాన్ని సందర్శిస్తారు. ఒకవేళ గురువారం సెలవు దినం అయినచో మరుసటి పనిదినం రోజున ఈ కార్యక్రమాన్ని తప్పకుండా నిర్వహించాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్వహించకుండా ఉండరాదు. తహశీల్దార్, ఎంపీడీవో , సర్వేయర్, ఎమ్మార్టై , అటవీ శాఖ, దేవాదాయ శాఖ అధికారులు వారి శాఖ పరిధిలోని భూములు ఉంటే వారు మరియు ఇతర సంబంధిత శాఖల అధికారులుఈకార్యక్రమంలోపాల్గొని క్షేత్రస్థాయిలో సమస్యలను పరిశీలించి పరిష్కరించడం. నాలుగు సందర్శనల వివరాలు:మొదటి గురువారం (ఫిర్యాదుల నమోదు): ప్రజల నుండి అసైన్డ్ భూములు, 22-ఎ , చెరువు పోరంబోకు, సర్వే సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తారు. సాధ్యమైన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించి, మిగిలినవన్నీ పి జి ఆర్ ఎస్ పోర్టల్లో నమోదు చేస్తారు.రెండవ గురువారం (పరిశీలన): స్వీకరించిన దరఖాస్తులపై ఫీల్డ్ వెరిఫికేషన్ మరియు రికార్డుల పరిశీలన నిర్వహిస్తారు.మూడవ గురువారం (పరిష్కారం): విచారణ పూర్తయిన దరఖాస్తులపై తుది నిర్ణయం తీసుకుని, మ్యుటేషన్ లేదా ఆర్ ఓ ఆర్ సవరణ తదితరరెవెన్యూఅంశాలపై ఆదేశాలు జారీ చేస్తారు. నాల్గవ గురువారం (ముగింపు): గ్రామంలో గ్రామ సభనిర్వహించి,పరిష్కరించిన సమస్యల జాబితాను ప్రకటిస్తారు. కోర్టు కేసులు మినహా మిగిలిన అన్ని ఫిర్యాదులను పరిష్కరించి, సదరు గ్రామాన్ని "జీరో పెండెన్సీ విలేజ్" (జీరో పెండెన్సీ విలేజ్ )గా తీర్చి దిద్దుతారు. ఈకార్యక్రమంద్వారారెవెన్యూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుం దని, ప్రజలు ఈ అవకాశాన్నిసద్వినియోగం చేసుకోవాలని సంయుక్త కలెక్టర్ సి. విష్ణు చరణ్ కోరారు. దీనివల్ల ప్రభుత్వ పాలనపై ప్రజల్లో నమ్మకం మరింత పెరుగుతుందని, ఆ దిశలో రెవెన్యూ అధికారులు పనితీరు ఉండాలనీ అధికారులను జేసి ఆదేశించారు.

# 54 మందికి సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

– ఎమ్మెల్యే ఎంఎస్ రాజు



**మడకశిర,మే 06,మనంన్యూస్:** మడకశిర నియోజకవర్గం వ్యాప్తంగా వివిధ ప్రమాదాలు,అనారోగ్యం పాలై ప్రవేట్ అస్పత్రి బిల్లులు సమర్పించిన బాధిత కుటుంబసభ్యులకు 54మంది లబ్ధిదారులకు గాను రూ 14.14 లక్షల విలువగల చెక్కులను పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే ఎంఎస్ రాజు తెలిపారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సిఎం సహాయనిది చెక్కులు పంపిణిలో భాగంగా పాల్గొన్న లబ్ధిదారులు, కుటుంబసభ్యులకు ఎమ్మెల్యేస్వయాన భోజనం వడ్డించి మరి చెక్కులు పంపిణీ చేయడం విశేషం.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సిఎం సహాయ నిధి చెక్కులు అందుకున్న బాధితులు సద్వినియోగం చేసుకుని లబ్ది పొందాలని అయన కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుంచిటి వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ,టిడిపి క్లస్టర్ కన్వీనర్,మాజీ సర్పంచ్ గుండుమల చంద్రప్ప,రొళ్ల టిడిపి కన్వీనర్ జి కె ఈరన్న,ఏపీఐఐసి రాష్ట్ర డైరెక్టర్ రామకృష్ణ తదితరులు, ప్రజా ప్రతినిధులు,పార్టీ ప్రతినిధులు, నాయకులు, లబ్ధిదారులు,వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం రాయితీపై సాగు పరికరాల పంపిణీకి రైతులు దరఖాస్తులు చేసుకోండి

– అమరాపురం ఏఓ మంజునాథ్



**అమరాపురం,మే 06, మనంన్యూస్:** ప్రభుత్వం రాయితీ ధరలతో పంపిణీ చేయనున్న వేగవసాయ పనిముట్లు, పరికరాలకోసం మండలంలోని రైతులు దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా అమరాపురం మండల వ్యవసాయ శాఖ అధికారి మంజునాథ్ తెలిపారు.బుధవారం తన కార్యాలయంలో విలేకరులతో అయన మాట్లాడుతూప్రభుత్వం రాయతీ ద్వారా రైతులకు సాగు పరికరాల పంపిణీలో భాగంగా మండలంనకు ఒక ట్రాక్టర్,ట్రాక్టర్ అనుబంధ పరికరాలు రెండు, స్ప్రేయర్లు ఇరవై, స్వీయచోదక పరికరాలు మూడు, పవర్ టిల్లర్స్ రెండు,గడ్డి కత్తిరించు యంత్రాలు వంటి వ్యవసాయ యంత్ర పరికరాలను మండల రైతులకు రాయితీపై అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఖరీఫ్, రబీ సాగు ఆధారంగా 2025-26 సంవత్సరానికి అమరాపురం మండలంనకు పైన తెలిపిన యంత్ర పరికరాలు ఇవ్వడం కోసం రూ.10.12 లక్షలు కేటాయించిందన్నారు. ఈ పథకం అమలుకు సంబంధించి మార్గదర్శకాలు విడుదల చేసిందన్నారు.ప్రభుత్వ నిబంధనలను అయన స్పష్టంగా వివరించారు.ఎస్సీ, ఎస్టీ, చిన్న, సన్నకారు రైతులు, మహిళలకు యంత్రాల యూనిట్ ధరలో 50% చొప్పున, ఇతర రైతులకు 40% చొప్పున రాయితీ వర్తిస్తుందన్నారు. 40 హెచ్పీ వరకు సామర్థ్యం గల ట్రాక్టర్/ మినీ ట్రాక్టర్,ట్రాక్టర్ అనుబంధ పరికరాలు, స్ప్రేయర్లు, స్వీయచోదక పరికరాలు, పవర్ టిల్లర్స్ ,పంట కోత తర్వాత విలువ జోడింపు యంత్రాలు అందిచడం జరుగుతుందన్నారు.దరఖాస్తుచేసుకున్న లబ్దిదారులను జిల్లా సంయుక్త కలెక్టర్ సమక్షంలో లాటరీ ద్వారా ఎంపిక చేస్తారన్నారు. జిల్లాల్లో మండలాలు,సామాజిక వర్గాల వారీగా ఎంపిక ప్రక్రియ, లబ్దిదారుల జాబితా విడుదలవుతుందన్నారు.ఎంపికైన వారి మొబైల్ ఫోన్లకు మెసేజ్లు పంపిస్తారన్నారు. ప్రొసీడింగ్స్ ఇచ్చిన 15 రోజుల్లో రైతులు పరికరానికి సంబంధించి తమ వాటా మొత్తాన్ని డీలర్లకు చెల్లించాలన్నారు. ఆర్డర్ అందాక 15 రోజుల్లో రైతులకు యంత్రాన్ని అందిస్తారన్నారు.దరఖాస్తు దారులురాయితీపై యంత్ర పరికరాలకు రైతు సేవా కేంద్రాలతో పాటు ఆన్లైన్లోనూ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. నచ్చిన డీలర్ వద్ద పరికరాన్ని కొనుక్కోవచ్చన్నారు. మే 5 నుంచి 19 వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. 23 నుంచి 25 వరకు లాటరీ ప్రక్రియ ఉంటుందన్నారు. ఎంపికైన వారికి మంజూరు పత్రం ఇవ్వనున్నట్లు అయన తెలిపారు. లబ్దిదారులు మే 26 నుంచి జూన్ 3 లోగా తన వాటా సొమ్ము డీలర్స్ లకు చెల్లించాలన్నారు. మే 26 నుంచి జూన్ 26 వరకు యంత్రాలు సరఫరా చేస్తారన్నారు. జూన్ 30 నుంచి డీలర్ ఖాతాలోకి రాయితీ సొమ్ము విడుదల ప్రక్రియ మొదలవుతుందన్నారు. ఆన్లైన్లో దరఖాస్తుకు వెబ్ సైట్ :https://eseed.ap.gov.in/FM/ ఈ పథకానికి 2024-25 సంవత్సరంలో రాయితీ పొందినవారు అర్హులు కాదన్నారు. కుటుంబంలో ఒక సభ్యుడే దరఖాస్తు చేసుకోవాలన్నారు. భూమి రికార్డులు, అటవీ హక్కుల పత్రాలు, ఈ-పంట తదితర సమాచారం ఆధారంగా అర్హుల్ని ఎంపిక చేస్తారన్నారు.కావున యంత్ర పరికరాలు అవసరమైన రైతు సోదరులు ఈ అవకాశంను ఉపయోగించుకోవలసినదిగా మండల వ్యవసాయ అధికారి మంజునాథ్ కోరారు.

# జలధర జల హారతిపై అవగాహన చేపట్టిన ఎంపీడిఓ



**కదిరి, మే 06 మనంన్యూస్ :** కదిరి బ్రాహ్మణపల్లి గ్రామపంచాయతీ కొత్తపల్లి గ్రామంలో ఉపాధి హామీ శ్రామికులు చేస్తున్న కాలువ పనులను శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు ఎంపీడీవో పోలప్ప బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ:-ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక నీటి సంరక్షణ కార్యక్రమం, ఇది 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర'లో భాగంగా నీటి చుక్కను ఆదా చేయడం మరియు చెరువులు, జలవనరులను పునరుద్ధరించడం లక్ష్యంగా పెట్టుకుంది తెలిపారు. నీటిని పొదుపుగా వాడుకోవాలి అని తెలిపారు. అలాగే వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో రవీంద్ర , టెక్నికల్ అసిస్టెంట్ మంజునాథ్ , ఫీల్డ్ అసిస్టెంట్ సోమశేఖర్ రెడ్డి , ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ వీర మారుతి , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మైనార్టీ సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- మైనార్టీలకు అందించే పథకాలు, అభివృద్ధి మరింత విస్తృతంగా సాగుతాయి
- మైనార్టీ సంక్షేమ కమిటీ సభ్యుడు, అనంత ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



**అనంతపురం. మే 06 మనంన్యూస్ ప్రతినిధి :** మైనారిటి సంక్షేమం కోసం తమ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, మైనారిటిలకు అందించే పథకాలు, అభివృద్ధి మరింత విసృతంగా సాగుతాయని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం వెలగపూడిలోని సచివాలయంలో జరిగిన మైనారిటీల సంక్షేమ కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. ఛైర్మన్ మహ్మద్ నజరీ అహ్మద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, మైనార్టీల అభ్యున్నతి కోసం చేపట్టిన కార్యక్రమాల గురించి చర్చించారు. ఇందులో ప్రధానంగా గత ఏడాది హజ్ యాత్రకు ఎంత మంది వెళ్లారు... రాష్ట్రంలో ఉన్న మసీదుల్లో ఇమామ్ లు మౌజీన్లకు ఎంత మందికి గౌరవ వేతనాలు అందాయి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాల గురించి చర్చించారు. సమావేశంలో అనంతపురం జిల్లాలోని మైనార్టీల గురించి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. మసీదులు, ఈద్గాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాల గురించి, అలాగే మౌజీన్లు, ఇమామ్ ల వేతనాలు ఇతర వాటి గురించి ఛైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. రానున్న రోజుల్లో మరిన్ని పథకాలు అమలయ్యే విధంగా తమ ఎన్డీఏ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు.



# పేదలకు వరం...

36 మందికి సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

**హిందూపురం మే 06 (మనంన్యూస్) :** ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం లాంటిదని ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్రబాబు అన్నారు. బుధవారం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ క్యాంప్ కార్యాలయం వద్ద హిందూపురం పట్టణంతో పాటు లేపాక్షి చిలమత్తూరు,హిందూపురం మండలం సంబంధించి 36 మందికి 12 లక్షల పదకొండు వేలు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సురేంద్రబాబు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థికంగా చితికిపోయిన కుటుంబాలకు, రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రుల బిల్లు లు కట్టలేక ఇబ్బంది పడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఉమ్మడి జిల్లాలో ఏ నియోజకవర్గానికి లేనివిధంగా హిందూపూర్ నియోజకవర్గానికి ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రతినెల సీఎం సహాయనిధి ద్వారా నియోజకవర్గంలోని ప్రజలకు చేయూతనిస్తున్నారు.. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు, వెంకటేష్,రూరల్,మండల కన్వీనర్ రాము, లేపాక్షి,, చిలమత్తూరు,మండలకన్వీనర్లు, అభిలాష్, శ్రీనివాసులు,నాయుకులు పాల్గొన్నారు.






## దారి తప్పితే....చర్యలు తప్పవు..

**– రౌడీ షీటర్ల ఇళ్ల వద్దకు వెళ్లి కౌన్సిలింగ్**
**– అడిషనల్ ఎస్పీ అంకిత సురాన**

**హిందూపురం (మనం న్యూస్) మే 06:** శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ జిల్లాలో వినూత్నమైన రీతిలో టాప్ రౌడీ షీటర్ల కార్యకలాపాలు వారి కదలికలపై దృష్టి పెట్టడమే కాక ప్రతిరోజు వారు ఏమి చేస్తున్నారు, వారి జీవన విధానం ఏమిటి మళ్లీ ఏమైనా నేరాలకు పాల్పడుతున్నారా వారి యొక్క నడవడికపై ప్రత్యేక దృష్టి సారించారు.

ఆ దిశగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ పీస్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో పోలీస్ అధికారులు రౌడీషీటర్ ఇళ్ల వద్దకే వెళ్లి కౌన్సిలింగ్ ఇస్తూ సత్ప్రవర్తనతో ఉండాలని హెచ్చరిస్తున్నారు. బుధవారం హిందూపురం పట్టణంలో అడిషనల్ ఎస్పీ అంకిత సురాన , డి.ఎస్.పి కెవి మహేష్ తో కలిసి గుడ్డం కాలనీ బోయ వీధి ,రహమత్పూర్, నిక్కంపల్లి మొత్కపల్లి కాలనీలలో పర్యటించారు. పలుమార్లు గొడవలలో పాల్గొని ఎక్కువ కేసులు నమోదై, రౌడీ షీట్లు ఓపెన్ చేయబడిన వారి ఇళ్లలో తనిఖీలు చేపట్టారు.అటువంటి వ్యక్తులు భవిష్యత్తులో మళ్లీ గొడవల్లో పాల్గొంటే, వారిపై పిడి యాక్ట్ కింద కేసులు నమోదు చేయడంతో పాటు, పట్టణ బహిష్కరణ చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించడమైనది.వారితో పాటు వారి కుటుంబ సభ్యులకు కూడా పోలీసులచే కౌన్సెలింగ్ నిర్వహించారు.గొడవలలో పలుమార్లు కేసులు నమోదు అయి, జైలుకు వెళ్లి వచ్చిన రౌడీ షీట్లు ఓపెన్ చేయబడినవి. వారిలో కొంతమందిని చురుకైనా రౌడీ షీటర్లుగా గుర్తించడము జరిగింది.పై వ్యక్తులందరూ కనీసం 3 నుండి 10 కేసుల వరకు నమోదు అయ్యి, హిందూపూర్ పట్టణంలో యాక్టివ్‌గా ఉండి తరచుగా గొడవలలో పాల్గొంటున్నందున, అడిషనల్ ఎస్పీ, డీఎస్పీ , సి ఐ లు జనార్ధన్, కరీం ,ఆంజనేయులు , ఎస్సైలు రాజేష్ ,లింగన్న, ప్రసన్న లు మరియు సిబ్బంది కలిసి ఆకస్మికంగా వారి ఇళ్ల వద్దకు వెళ్లి తనిఖీలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యుల సమక్షంలో వారికి కౌన్సెలింగ్ నిర్వహించి, మళ్లీ ఏదైనా గొడవలో పాల్గొంటే నాన్-బెయిలబుల్ కేసులు నమోదు చేయడం.పిడి యాక్ట్ అమలు చేయడం,పట్టణ బహిష్కరణ చేయడం,తహసీల్దార్ వద్ద తీసుకున్న బైండ్ ఓవర్ ప్రకారం ప్రభుత్వానికి రూ. 5,00,000 లు వసూలు చేయడం వంటి కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించడమైనది. హిందూపురం పట్టణంలో ఉన్న మిగిలిన రౌడీ షీటర్ల ఇళ్లలో కూడా దశలవారీగా తనిఖీలు నిర్వహించబడతాయని, ఎవరైనా శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే వారిపై కూడా ఇలాంటి కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలియజేయడమైనదనీ పోలీసులు తెలిపారు.

## ముందస్తు ప్రచారాలు అడ్మిషన్లు చేస్తున్న పాఠశాలల యాజమాన్యం పైన చర్యలు తీసుకోవాలి.

**హిందూపురం (మనం న్యూస్) మే 06:** ముందస్తు ప్రచారాలు అడ్మిషన్లు చేస్తున్న శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం పైన చర్యలు తీసుకోవాలి. హిందూపురం పట్టణంలో ఉన్న శ్రీ చైతన్య పాఠశాల ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించిన విద్యార్థి సంఘాల నాయకులు, రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ పాఠశాలలో ఫీజు నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలి, ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు బాబావలి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరసింహమూర్తి మాట్లాడుతూ హిందూపురం పట్టణంలో ప్రభుత్వానిబంధనలకు విరుద్ధంగా ముందస్తు ప్రచారాలు అడ్మిషన్లు నిర్వహిస్తున్న శ్రీ చైతన్య పాఠశాల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ పాఠశాలలోనే పాఠ్య పుస్తకాలు మరియు యూనిఫాం టైలు బెల్ట్ ఇతర సమగ్రి ఇక్కడే కొనాలని నిబంధనలు పెట్టి మరి అధిక ఫీజు వసూలు చేస్తున్నారు. విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించకుండా వేల రూపాయల అధిక ఫీజులను వసూలు చేస్తున్నారు అని అన్నారు,ఈ శ్రీ చైతన్య పాఠశాలలో ఉన్న టీచర్స్ ముందస్తు అడ్మిషన్లు ప్రచారాలు నిర్వహిస్తేనే ఇంక్రిమెంట్స్ మరియు జీతాలు ఇస్తామని ఒక్కరోజు కూడా సెలవు రోజుల్లో సెలవులు ఇవ్వకుండా ప్రచార క్యాంపియన్లను నిర్వహించారని వారు తెలిపారు, ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రభుత్వ ప్రభుత్వ నిబంధనలో ఉల్లంఘించిన శ్రీ చైతన్య పాఠశాల యాజమాన్యం పైన సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు, లేని పక్షంలో పెద్ద ఎత్తున రాబోవు రోజులలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జిల్లా మండల విద్యాశాఖ కార్యాలయాల ముందు ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు,ఈ కార్యక్రమంలో పిడిఎస్యు, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల పట్టణ నాయకులు చంద్రశేఖర్ నాగేంద్ర బద్రి మహేష్ నయన్ నన్నుండేశ్వర దేవ పవన్ సునీల్ తరుణ్ తదుపరులు పాల్గొన్నారు.




## యుద్ధ విమానాల తయారీ రాయలసీమ తలరాత మారబోతోంది

**–ఈ నెల 15న భూమి పూజలో రక్షణమంత్రి, ముఖ్యమంత్రి,మంత్రులు నారాలోకేశ్, సత్యకుమార్.**



పుట్టపర్తి మే 6మనం న్యూస్
15 వేల పెట్టుబడితో ఫైటర్జెంట్ ప్రాజెక్టు వలన వేల సంఖ్యలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని ,దేశ రక్షణ రంగ చరిత్రలో ఆంధ్రప్రదేశ్, ముఖ్యంగా రాయలసీమ ప్రాంతం సరికొత్త మైలురాయిని చేరుకోబోతోందనీ. భారత్ గర్వపడేలా స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందుతున్న 5వ తరం స్టెల్త్ ఫైటర్ జెట్ తయారీకి పుట్టపర్తి వేదిక కానుందనీ ఈ భారీ ప్రాజెక్టు వివరాలను వెల్లడించేందుకు బుధవారం పుట్టపర్తిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యులు శ్రీ ఎస్. విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడారు.

**అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా రాయలసీమ**

"వెనుకబడిన రాయలసీమ ప్రాంతాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో సుమారు రూ. 1 లక్ష కోట్ల పెట్టుబడితో కూడిన ఈ ప్రాజెక్టును ఇక్కడికి తీసుకురావడం అభినందనీయమని ఈ గొప్ప అవకాశం కల్పించిన ప్రధాని నరేంద్ర మోడీకి, కేంద్ర రక్షణ మంత్రి రాజనాథ్ సింగ్‌కు మరియు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు"తెలిపారు.డబుల్ ఇంజిన్ సర్కార్ వల్లే ఇలాంటి భారీ ప్రాజెక్టులు సాధ్యమవుతాయని ఆయన స్పష్టం చేశారు.

ఈ ప్రాజెక్టుకు 600 ఎకరాలు.. భూమి సేకరణ, ఇందులో మొదటి దశలో 150 సేకరణ దాదాపుగా పూర్తయిందని తెలిపారు.

**140 యుద్ధ విమానాలు:**

ఈ ప్రాజెక్ట్ కోసం డియర్ డివోకు సుమారు 600 ఎకరాల భూమిని కేటాయించారని, ఇందులో రక్షణ రంగ దిగ్గజ సంస్థలైన టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్, ఎల్ అండ్ టీ, భారత్ ఫోర్జ్ వంటి కంపెనీలు భాగస్వాములుగా ఉంటాయని వివరించారు. ఈ కేంద్రంలో మొత్తం 140 యుద్ధ విమానాలను తయారు చేయాలన్నది లక్ష్యం. దీనివల్ల రాయలసీమ నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ నెల 15వ తేదీన: కేంద్ర రక్షణ మంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన. 2027 నాటికి: యుద్ధ విమానం యొక్క మొదటి మోడల్ సిద్ధం. 2028లో: తొలి ప్రయోగాత్మక గగన విహారం 2034 నాటికి: పూర్తిస్థాయి సర్టిఫికేషన్ పొంది వాయుసేనకు అందుబాటులోకి రానున్నాయని, భవిష్యత్తులో పుట్టపర్తి దేశ రక్షణ రంగంలోనే అత్యంత కీలకమైన కేంద్రంగా మారుతుందని, స్థానిక సత్యసాయి విమానాశ్రయం కూడా ఈ ప్రాజెక్టులో కీలక పాత్ర పోషించనుందని విష్ణువర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. దేశంలోని ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో ఓటమి అనంతరం కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు అనైతిక రాజకీయాలకు పాల్పడుతున్నాయని బీజేపీ నేత ఎస్. విష్ణువర్ధన్ రెడ్డి విమర్శించారు. దేశ ప్రజలు కాంగ్రెస్, కమ్యూనిస్టు రహిత భారతాన్ని కోరుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు.ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుండటంతోనే ఇటీవల జరిగిన ఎన్నికల్లో బీజేపీ మూడు రాష్ట్రాల్లో విజయాన్ని సాధించిందని తెలిపారు. సుమారు 50 సంవత్సరాల తర్వాత దేశంలో ఒక్క కమ్యూనిస్టు ముఖ్యమంత్రి కూడా లేని పరిస్థితి ఏర్పడింది. ఇదే నిజమైన కమ్యూనిస్టు ముక్త భారత్‌కు సంకేతం" అని విష్ణువర్ధన్ రెడ్డి మీడియాతో వ్యాఖ్యానించారు.

పశ్చిమ బెంగాల్ రాజకీయాలపై స్పందిస్తూ, ప్రజల తీర్పును గౌరవించాలని మమతా బెనర్జీ ను కోరారు. అయితే రాజీనామా చేయబోనని ఆమె చెప్పడాన్ని ఆయన తప్పుబట్టారు. ఈ విషయంలో రాహుల్ గాంధీ మద్దతు ఇవ్వడం సిగ్గుచేటు అని, అది రాజకీయ పరిపక్వత లేమిని సూచిస్తుందని విమర్శించారు.దేశ రాజకీయాల్లో బాధ్యతాయుత వైఖరి అవసరమని, ప్రజల తీర్పును గౌరవించడం ప్రతి పార్టీ కర్తవ్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు బూదిలి సుదర్శన్, కొండమరాజు ,కత్తి రాజారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి జ్యోతి ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షుడు తిరుమలేషు, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బాలగంగాధర్, పట్టణ అధ్యక్షులు కళ్యాణ్ కుమార్, గిరిజన మోర్చా ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ నాయక్, పట్టణ కార్యదర్శి నారాయణ, ఐటి సెల్ కన్వీనర్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాసులు పై సాక్షి పత్రిక వ్రాసిన నిరాధార ఆరోపణలను ఖండిస్తున్నాం



కళ్యాణదుర్గం టౌన్ మే 06 మనం న్యూస్: భారతీయ జనతా పార్టీ నాయకులు =ఒడీ గెస్ట్ హౌస్ నందు మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు ముప్పూరి దేవరాజ్ మాట్లాడుతూ వార్తాపత్రికలు నిజాన్ని నిర్భయంగా రాస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేయాలని అలా కాకుండా అసత్యాలను పదే పదే ప్రస్తావిస్తూ అబద్దాన్ని నిజం చేయడానికి ప్రయత్నించడం ఎంతవరకు సమంజసం అని సాక్షి యాజమాన్యాన్ని ప్రశ్నించారు ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని కోరారు. గత కొన్ని రోజులుగా వైరల్ అవుతున్న హనీ ట్రాప్ కేసులో అనంతపురం జిల్లా పూర్వపు అధ్యక్షులు ఉన్నారని వారిని పార్టీ నుంచి ఎందుకు తొలగించడం లేదని ఆయన సత్యకుమార్ అనుచరుడని అసత్యాలను రాసిన సాక్షి పత్రిక యాజమాన్యం సంధి రెడ్డి శ్రీనివాసులు కి భారతీయ జనతా పార్టీకి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు . లేనిపక్షంలో సాక్షి పత్రిక యాజమాన్యానికి భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని తెలియజేశారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాసులు విద్యార్థి నాయకుడిగా భారతీయ మజ్దూర్ సంఘ అధ్యక్షునిగా భారతీయ జనతా పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులుగా రెండు పర్యాయాలు పనిచేస్తూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా వ్యాపారవేత్తగా పనిచేస్తూ భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి నిబద్ధత నిజాయితీ గల నాయకుడిగా ఎదుగుతున్నందున కొందరు ప్రతిపక్ష నాయకులు ఆయన రాజకీయ ఎదుగుదలను ఓర్వలేక ఇలాంటి దుష్ప్రచారం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ముప్పూరి దేవరాజ్ సీనియర్ నాయకులు చెక్కా సుబ్రహ్మణ్యం బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు కే రామకృష్ణ,కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి తలారి కిష్టప్ప,మహిళా మోర్చా నాయకులు ఎ. కళ్యాణి, ఎస్సీ మోర్చా నాయకుడు రాజేష్ సోషల్ మీడియా కన్వీనర్ వసంత ,బండి సుధా కురుబముక్కన్న ,సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్యదర్శుల చేతుల మీదుగా భూమి పూజ

**– 13 వ వార్డు ఎస్.సద్లపల్లిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు.**

**హిందూపురం (మనం న్యూస్) మే 06:**
హిందూపురం శాసనసభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని 13 వ వార్డు ఎస్. సద్లపల్లి గ్రామం ఎస్సీ కాలనీలో ఎస్సీ సబ్ ప్లాన్ రూ.15 లక్షల నిధులతో దుర్గమ్మ మాత దేవస్థానం ప్రహరీ గోడకు బుధవారం భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వెంకటేష్,ఎమ్మెల్యే వ్యక్తిగత



కార్యదర్శులు డాక్టర్ సురేందర్ , వీరయ్య , బాలాజీ , టిడిపి సీనియర్ నాయకులు నాగరాజు 13 వ మాజీ కౌన్సిలర్ ఆర్ సునీత వెంకటేశ్వర రెడ్డి మరియు సి గోపాల్ ,నారాయణప్ప , లింగారెడ్డి , నాయకులు బసప్ప, వెంకటనా రాయణ, హనుమారెడ్డి, రామప్ప,కిష్టప్ప, మనోహర్, మారుతి, రవి,తిప్పన్న, వెంకటేష్, రామాంజి,అంజనప్ప, ఆదిమూర్తి,మహిళలు మరియు కాలనీవాసులు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## వానవోలు గ్రామంలో తాగునీటి సంక్షోభం

వారం రోజులుగా నీటి కొరతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు



**గోరంట్ల మే 06 మనంన్యూస్ :** గోరంట్ల మండలం, వానవోలు గ్రామంలో తాగునీటి సమస్య రోజురోజుకు తీవ్రంగా మారుతోంది. గత వారం రోజులుగా సరైన తాగునీరు అందకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు దూరప్రాంతాల నుంచి నీటిని తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.అధికారుల నిర్లక్ష్యం పై ప్రజల ఆగ్రహం గ్రామంలో నెలకొన్న నీటి సమస్యకు ప్రధాన కారణం ప్రభుత్వ అధికా రుల నిర్లక్ష్యమేనని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పాడైన మోటార్లను మరమ్మతు చేయకపోవడం, సమస్యను పట్టించుకోకపోవడం వల్ల పరిస్థితి మరింత విషమించింది. వాటర్ మెన్ జీతాల సమస్య కూడా కారణం : గ్రామానికి నీరు సరఫరా చేసే వాటర్ మెన్‌కు జీతాలు చెల్లించకపోవడం కూడా సమస్యను పెంచిందని స్థానికులు చెబు తున్నారు. జీతాలు లేకపోవడంతో నీటి సరఫరా సక్రమంగా జరగడం లేదని వెల్లడిస్తున్నారు. రోజువారీ జీవనంపై తీవ్ర ప్రభావం.తాగునీరు లేకపోవడంతో గ్రామస్తుల రోజువారీ జీవనం పూర్తిగా దెబ్బతింది. పిల్లలు, మహిళలు నీటి కోసం గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది.గ్రామంలో తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని, పాడైన మోటార్లను మరమ్మతు చేసి, వాటర్ మెన్‌కు జీతాలు చెల్లించాలని గ్రామస్తులు అధికారులను కోరుతున్నారు

## చిగతూర్పి ప్రజల దాహం తీరింది

ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు



**గుడిబండ మే 6 మనంన్యూస్** : గుడిబండ మండలం చిగుతుర్పి గ్రామంలో గత ఆరు నెలలుగా తీవ్ర తాగునీటి ఎద్దడి నెలకొనగా గ్రామ ప్రజలు తాగునీటి కోసం సుదూర ప్రాంతాల నుండి వ్యవసాయ బోరుల దగ్గర తాగునీరు తెచ్చుకునేవారు. కొన్ని రోజులుగా ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేయడం జరిగింది. ఈ విషయాన్ని స్థానిక నాయకులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు దృష్టికి తీసుకొని వెళ్ళగా సంబంధిత ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో మాట్లాడి ఆ గ్రామానికి త్వరలో తాగునీరు అందే విధంగా బోరు బావి ఇంజన్లను పంపాలని అధికారులను ఆదేశించారు. మంగళవారం బోరు బావితవ్వే ఇంజన్లు చిగతూర్పికి వచ్చి గ్రామ నడిబొడ్డున బస్టాండ్ ఆవరణంలోనే బోరుబావిని తవ్వగా అందులో సమృద్ధిగా నీరు వచ్చింది. దీంతో మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు ధన్యవాదాలు అంటూ ఎంతో సంతోషంగా గ్రామ ప్రజలు, మహిళలు కృతజ్ఞతలు తెలిపారు.

## వివాహ శుభ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



**కదిరి, మే 06 మనంన్యూస్:** కదిరి పట్టణం దేవళం బజార్ ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు సుంకు.శ్రీనివాసులు మురళి హోటల్ కుమారుడి వివాహ వేడుక మరియు పట్టణంలోని అమృత్ పన్షన్ హాలులో క్రాంతి కుమార్ కుమార్తె శుభ కార్యక్రమంలోను కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలను కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు.

# ఘనంగా స్పార్క్ 8.0 - మగువ మహోన్నతి కార్యక్రమం ప్రారంభం



**హిందూపురం (మనం న్యూస్) మే 06.:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్ టి ఐ హెచ్ ) అనంతపురము స్పోక్ ఆధ్వర్యంలో మహిళల జీవనోపాధి మరియు వ్యాపార నైపుణ్యాభివృద్ధి లక్ష్యంగా నిర్వహిస్తున్న "స్పార్క్ 8.0 -- మగువ మహోన్నతి" కార్యక్రమం ఘనంగా ప్రారంభ మైంది. శ్రీ సత్యసాయి జిల్లా పరిధిలోని మహిళా పారిశ్రామిక వేత్తలకు ఏర్పాటు చేసిన 3 రోజుల శిక్షణా కార్యక్రమం ను జ్యోతి ప్రజ్వలన తో ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా డిఆర్డిఏ గౌరవ ప్రాజెక్ట్ డైరెక్టర్ కే.ఎన్.నరసయ్య మాట్లాడుతూ రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ గురించి తెలియజేస్తూ రతన్ టాటా కంపెనీ కంటే ముందుగా టాటా నగర్ అనే గ్రామం ఉందని, రతన్ టాటా దేశానికి చేసిన సేవల గురించి, వారి పరిశ్రమల గురించి, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ను మన ఉమ్మడి అనంతపురం జిల్లా లో నెలకొల్పడం, మన జిల్లా లో ప్రతిష్టాత్మకంగా ఏర్పరచిన ఓ ఎస్ ఎఫ్ వన్ స్టాఫ్ ఫెసిలిటీ సెంటర్ ద్వారా ఇప్పటికే మనం గుర్తించిన మహిళా పారిశ్రామిక వేత్తలకు ఆర్టిఐహెచ్, జేఎన్టీయు అనంతపురం వారి ద్వారా మరింత ఆర్థిక సహాయం తో పాటు పలు రకాల ట్రైనింగ్ లు అందించి ప్రతి స్వయం సహాయక సంఘ సభ్యురాలు ఒక అభ్యుదయ మహిళా పారిశ్రామిక వేత్తగా ఎదగాలని కోరుకుంటు న్నానని, మనమందరం కలిసి ఆ దిశగా మన ప్రాజెక్ట్ ను ముందుకు తీసుకెళ్లాలని వివరించడం జరిగింది. హిందూపురం శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణ పిఏ వీరయ్య మాట్లాడుతూ మహిళా సాధికారత గురించి మొట్టమొదట ఆలోచించి స్వర్ణీయ ముఖ్యమంత్రి వర్యులు నందమూరి తారక రామారావు పలు రకాల మహిళా సంక్షేమ పథకాలు అమలు చేశారని, అదే విధంగా మన ముఖ్యమంత్రి వర్యుల నారా చంద్రబాబు నాయుడు మహిళలు కట్టెలపొయ్యి తో వంటలు చేయడం వల్ల మహిళల ఆరోగ్యాలు కీణిస్తున్నాయని దీపం పథకం అమలు చేశారని గుర్తు చేస్తూ, మహిళా పక్షపాతి అయిన ముఖ్యమంత్రి "వన్ ఫ్యామిలీ వన్ ఇంట్రెప్రేణుర్ " అనే కాన్సెప్ట్ తో స్వయం సహాయక సంఘ సభ్యులు మహిళా పారిశ్రామిక వేత్తలుగా ఎదిగి సమ సమాజం నిర్మాణం వైపు అడుగులు వేయాలని ఆశిస్తున్నానని క్లుప్తంగా వివరించడం జరిగింది. నాన్ ఫార్మ్ ఏపీఎం సుదర్శన్ రాజు హిందూపురం మండలం ఏపీఎం రామాంజ నేయులు మాట్లాడుతూ ప్రతి ఒక మహిళా ఒక వ్యాపార వేత్తగా ఎదుగుతూ వారితో పాటు మరికొంత మందికి ఉపాధి అవకాశాలు కల్పించాలని తెలపడం జరిగింది. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సీఈఓ డాక్టర్ హఫీజ్ బాషా మాట్లాడుతూ ఇదివరకు మనమందరం కేవలం లోన్ ల గురించి మాత్రమే మాట్లాడుకున్నామని కానీ మన ౩×౧ ఆర్.టి.ఐ.హెచ్ , జేఎన్టీయూ




అనంతపురం వారి ద్వారా మనం చేసే వినూత్నమైన కార్యక్రమాలకు ఒక పారిశ్రామిక వేత్త 3 లక్షల నుండి 5 లక్షల రూపాయల వరకు గ్రాంట్ రూపంలో పొంది మనం ఆ అమౌంట్ ను తిరిగి కట్టాల్సిన అవసరం లేదని, ఈ 3 రోజుల ట్రైనింగ్ ప్రోగ్రాం నందు చాలా రకాలైన విషయాలను తెలియచేస్తారని ప్రతి ఒక్క మహిళా పారిశ్రామిక వేత్త ఈ సదవకాశాన్ని ఉపయోగి ంచుకోవాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమం లో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ జేఎన్టీయూ సీఈఓ డాక్టర్ హఫీజ్ బాషా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సిబ్బంది, ఏపీఎం నాన్ ఫామ్ సుదర్శన్ హిందూపురం మండలం ఏపీఎం రామాంజనేయులు, లేపాక్షి మండలం ఏపీఎం సువర్ణమ్మ, చిలమత్తూరు ఏపీఎం నారాయణ, సోమందేపల్లి ఏపీఎం మదన్ మోహన్ , హిం దూపురం , పెనుకొండ నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల సీసీ లు,వివో లీడర్లు, హిం దూపురంఓఎస్ఎఫ్‌నోడల్‌బ్లాక్ సిబ్బంది అయినటు వంటి నోడల్ బ్లాక్ డిటిఈ అకౌంటెంట్, నాలుగు మండలాల బీటీసీలు, బిడిఎస్పి లు, మహిళా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు.

# సత్యసాయి కార్మికులకు వెంటనే జీతాలు చెల్లించాలి

**పుట్టపర్తి మే 6 మనంన్యూస్** : నిరవధిక దీక్షను విరమింప చేసి తక్షణమే తాగునీటి సరఫరాను పునరుద్ధరించాలనిఈ ఎస్ వెంకటేష్ ఐ టి యు సి జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి డిమాండ్ చేశారు.ఉమ్మడి అనంతపురం జిల్లాలోని కార్మికులు మంగళవారం నుంచి సమ్మె బాట పట్టిన తరుణంలో జిల్లాలోని మొత్తం సత్యసాయి కార్మికులు తమ విధులను బహిష్కరించి తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కొత్తచెరువు పంప్ హౌస్ వద్ద నిరవధిక దీక్షను రెండవ రోజున కొనసాగించారు .ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ఏఐటియుసి జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఈ ఎస్ వెంకటేష్ హాజరై మాట్లాడుతూ కార్మికుల చేపట్టిన దీక్షకు ఏఐటీయూసీ తరపున సంపూర్ణంగా సంఘీభావం తెలిపి కార్మికులతో కలిసి దీక్షలో పాల్గొన్నారు,ఈ సందర్భంగా ఈఎస్ వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సత్యసాయి కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు, పగలు రాత్రి తేడా లేకుండా పనిచేసే నీటి సరఫరా కార్మికులకు వారికొచ్చే అరకొర జీతాలను కూడా నెల నెల ఇవ్వకుండా పెండింగ్ పెడుతుండడంతో వారు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల నడుమ కుటుంబాలను పోషించుకోలేక పోతున్నారని ఆవేదన చెందారు,ఈ పరిస్థితిలో వారు గత్యంత లేక తమ జీతాలు చెల్లించండి అయ్యా అంటూ తరచూ నిరాహార దీక్షలు చేస్తూ రోడ్లపైకి రావాల్సిన దుస్థితి ఏర్పడుతోందని ఆయన విచారం వ్యక్తం చేశారు.ప్రభుత్వం గత ఏడాది బడ్జెట్లో 36 కోట్ల



రూపాయలు సత్యసాయి నీటి పథకం నిర్వహణకు కేటాయించి వాటిలో కేవలం 13 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టడం జరిగిందన్నారు, అదేవిధంగా 2026- 27 బడ్జెట్లో ఈ పథకానికి కనీసం ఒక్క రూపాయి కూడా కేటాయిం చకపోవడం దారుణమన్నారు, దీన్నిబట్టి చూస్తే సత్యసాయి కార్మికుల పట్ల ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందో అర్థమవుతోందని దుయ్య బట్టారు,తాగునీటి సరఫరా జరగలేదని స్థానిక ప్రజలు తీవ్ర ఆవేదన చెందుతు న్నారని తెలిపారు,కనుక ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే సత్యసాయి కార్మికు లతోపాటు ఆర్డబ్ల్యూఎస్ కార్మికులకుపెండింగ్‌జీతాలను వెంటనే చెల్లించడంతో పాటు ఈ సత్యసాయి నీటి పథకం నిర్వహణను సత్యసాయి బోర్డు ఆధీనంలోనే యధావిధిగాకొనసాగించే విధంగాచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నరేష్ మధుసూదన్ తో పాటు వైయస్సార్ టి యు నాయకులు ఐఎఫ్టియు నాయకులు సిఐటియు కార్మికులు పాల్గొన్నారు

# భూములు కోల్పోతున్న ప్రతి రైతుకు పునరావసం కల్పించాలి

**పుట్టపర్తి మే 6 మనం న్యూస్ :** భూములు కోల్పోతున్న ప్రతి రైతుకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం రైతాంగానికి నష్ట పరిహారంతో పాటు పునరావాసం కల్పించాలని పుట్టపర్తి ఆర్ డి ఓ సువర్ణకు ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్. వెంకటేష్ మాట్లాడుతూ పుట్టపర్తి మండలం బ్రాహ్మణపల్లి, బీడుపల్లి గ్రామాల రైతుల నుండి తీసుకుంటున్న భూములకు 2013 భూ సేకరణ చట్టాన్ని అమలు చేయాలనీ వ్యవసాయ కూలీలు, శ్రామికులు ( ఉపాధి కూలీలు) వృత్తిదారులు చిన్న, సన్న కారు, వ్యాపారస్తులనని వారికి ఉన్న భూమి పోతే పునరావాసం ఉండదని వారికి పునరావసం కల్పించాలని కోరారు. రైతులకు చట్టం యొక్క ప్రాధాన్యతను వివరించి ప్రజాభిప్రాయం సేకరణ ద్వారా చేయాలనీ, కోరారు. కానీ ప్రస్తుత భూసే



కరణ హడావిడగా గందరగోళంగా భయభ్రాంతు లకు గురి చేసే విధంగా , రైతులకు తెలియ చేయకుండా గ్రామసభలు నిర్వహించి ప్రజా ఆమోదం పొందకుండా వారిని భయభ్రాంతులకు గురిచేసి భూసేకరణ చేయడం సబబు కాదని తెలిపారు.గ్రామాల్లో పలువురి రైతులకు నోటీసులు కూడా అందలేదనీ, అంతేకాక ప్రతి రైతుకి ఒకే నెలకు మూడు నోటీసులు ఇచ్చి భూమిని స్వాధీనం చేసుకోవడం విడ్డూరంగా ఉందని తెలిపారు. ఎకరా భూమికి 32 లక్షలు రైతుకు చెల్లిస్తే పుట్టపర్తి పరిసర ప్రాంతాల్లో నాలుగు సెంట్లు స్థలం కూడా రాదని వారు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘంగా దీనినీ తీవ్రంగా ఖండిస్తుందని, భవిష్యత్తులో భూములు సేకరణ ముందు గ్రామ కమిటీల ద్వారా, గ్రామసభల ద్వారా భూసేకరణ చేయాలని కోరారు. 2013 భూ సేకరణ పై రెవెన్యూ సిబ్బంది రైతులకు ఏమాత్రం స్పష్టత ఇవ్వలేదనీ, భూములు కోల్పోతున్న ప్రతి ఇంటికి ఇక్కడ స్థాపించే పరిశ్రమల్లో పెర్మనెంట్ ఉద్యోగం ఇస్తామని మాట పూర్వితంగా చెబుతున్నారు కానీ రాతపూర్వితంగా ఇవ్వలేదని తెలిపారు. ప్రస్తుతం ఇక్కడ సెంటు లక్ష రూపాయలు ఉంటే ఎకరాకు కోటిరూపాయలుఇవ్వాలి, కానీ , మార్కెట్ వ్యాల్యూ కన్నాతక్కువగాఇవ్వడంరైతులను మభ్యపెట్టడమేనని తెలిపారు.ఇప్పటికైనారెవెన్యూఅధికారులు, కూట మి ప్రభుత్వం నాయకులు భూములు ఇస్తున్న రైతులకుఎకరాకుకోటి రూపాయలు ఇచ్చి న్యాయం చేయాలనిఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తున్నట్టు తెలిపారు.